# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 05, మే 2024 | 16 పేజీలు


## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెంచాలి
- సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలి
- నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయాన్ దేబర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అధికారులు పారదర్శకంగా ఎన్నికలను చేపట్టాలని,




# నడిపించే నాయకుడేడి..?





- ప్రచారానికి దూరంగా ప్రధాన నేతలు
- వరంగల్ ఎంపీ బరిలో కొత్త ముఖాలు
- అయోమయంలో అభ్యర్థులు

- నామ్‌కే వాస్తేగా ఎన్నికల ప్రచారం
- సభలు, సమావేశాల్లో మాత్రమే మెరుస్తున్న నేతలు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఒరుగల్లు పోరుగళ్లలో ప్రధాన పార్టీల అభ్యర్థులను నడిపించే నాయకుడే కరువయ్యారు. వరంగల్ పార్లమెంట్‌లో పరిధిలో ప్రధాన పార్టీ తరుఫున పోటీచేసే అభ్యర్థులందరూ కొత్త వారు కావడంతో వీరి వెంట ఉండి నడిపించే ప్రధాన నాయకత్వం ఎవరూ కూడా ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఎంపీ ఎలక్షన్స్ దగ్గర పడుతున్నా పట్టించుకునే నాయకుడు కరువయ్యారని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. పోటీ చేసే అభ్యర్థులంతా ఆ పార్టీలో కొత్త వారు కావడంతో ఎవరిని సంప్రదించాలి..? ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి ఎవరిని ముందు పెట్టి పార్టీని నడపాలి ? కార్యకర్తలను ఎలా సమన్వయం చేసు కోవాలి? అనే మీమాంసలో పడుతున్నట్లు సమాచారం.

**కొత్త పంచాయితీ..**

వరంగల్ పార్లమెంట్ ప్రధాన పార్టీ అభ్యర్థులు కొత్త వారు కావడంతో పార్టీలో 'కొత్త' పంచాయితీ మొదలైంది. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ బీఆర్‌ఎస్ పార్టీ నుంచి వచ్చారు. దీంతో ఇతర పార్టీల నుంచి తమ పార్టీలో కొత్తగా చేరిన నేతలు, కార్యకర్తలకే ప్రాధాన్యత లభిస్తుందని, తమకు గుర్తింపు కరువైందని సుదీర్ఘ కాలంగా ఆయా పార్టీలో పనిచేసిన వ్యక్తులు నిరసన గళం వినిపిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లో ఈ పంచాయితీ తలనొప్పిగా మారింది. ఈ వాతావరణం ఆయా శాసనసభ నియోజకవర్గ పరిధిలో స్థానిక నాయకత్వానికి సమస్యగా మారింది. ఈ సమస్యలను భూజాల మీద వేసుకొని పరిష్కరించేందుకు ఏ నాయకుడు కూడా ముందుకు రావడం లేదని అభ్యర్థుల్లో ఆందోళన కనిపిస్తోంది.

**వచ్చామా..వెళ్లామా..**

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రధాన పార్టీల వారు ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గానికి పార్టీ నుంచి ఒకరిని ఇన్‌చార్జీని నియమించారు. ఆయన నియోజవర్గంలో అందరిని సమన్వయం చేస్తూ ప్రచారం కొనసాగించాలి. కానీ, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన భూమిక పోషించే నేతలంతా ప్రచారానికి దూరంగా ఉంటున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ ప్రచా రానికి


2 లో..




# మానుకోటలో ఎవరిది పాగా...?



- కారు జోరా ..?
- కాంగ్రెస్ హోరా ..?
- కమల వికాసమా ..?
- 9 రోజులే ఎన్నికల గడువు


వివరాలు 2 లో..


ఆసక్తిగా మానుకోట రాజకీయాలు

*మహబూబాబాద్ ప్రభాతవార్త :*

మానుకోట గులాబీ కంచుకోట. ఇది ఒకప్పటి నినాదం. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నినాదం గాలిలో కలిసింది. బీఆర్‌ఎస్‌కు బీటలు పడ్డాయి. ఈ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. కాంగ్రెస్ హోరుతో కారుకు బ్రేకులు పడ్డాయి. కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ లోగానే పార్లమెంట్ ఎన్నికలు వచ్చి పడ్డాయి. కక్కలేక, మింగలేక బీఆర్‌ఎస్ పరిస్థితి దాపురించింది. ఇదిలా ఉంటే అసెంబ్లీ హోరే మళ్ళీ పునరావృత్తం అవుతుందన్న గంపెడాశతో కాంగ్రెస్ ఉంది. బీజేపీ సైతం ఈ ఎన్నికల బరిలో దిగడంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. ముగ్గురు కూడా గత ఎంపీలే కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. మరో 9 రోజులే ఎన్నికల గడువు మిగలడంతో ఓటరు నాడి అంతుచిక్కని విధంగా మారింది. మానుకోట రాజకీయాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

**-మానుకోటలో పోటీ రసవత్తరం**

మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్ పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ నుంచి పోరిక బలరాంనాయక్, బీఆర్‌ఎస్ నుంచి మాలోత్ కవిత, బీజేపీ నుంచి అజ్మీరా సీతారాంనాయక్ బరిలో నిలిచారు. ఈ ముగ్గురు కూడా ఇదే నియోజకవర్గంలో ఒక సారి ఎంపీగా పనిచేసిన వారే. దీంతో ఇక్కడ ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీగా పనిచేసిన వారు అవుతారు. వీరి మధ్యనే ఈ పార్లమెంట్‌ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఇది ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గంగా ఉంది. ఖమ్మం జిల్లాలో కొంతభాగం, వరంగల్ జిల్లాలో కొంత భాగం. ఈ పార్లమెంట్ నియోజకవర్గం ఉంది. విభజనకు ముందు




# నడిపించే నాయకుడేడి ?

మొదటి పేజీ తరువాయి

అనే పద్ధతి తప్ప మొత్తం కార్యక్రమాన్ని భుజాల మీద వేసుకొని నడిపించేందుకు ముందుకు రావడం లేదని స్వయంగా కార్యకర్తలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫొటోలకు స్టిల్స్ కోసమే..**

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నామ్‌కే వాస్తేగా జరుగుతుందని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రధాన నాయకత్వం ఎవరు కూడా ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని, అలాగే కార్యకర్తలను ఉత్తేజరిచి ముందుకు నడిపించేలా సూచనలు, సలహాల కూడా ఎవరూ ఇవ్వడం లేదని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ ప్రచారానికి వచ్చిన నేతల కూడా 10 నిమిషాల్లో సమావేశం ముగించడం పక్కన ఉన్న కార్యకర్తలతో ఫొటోలకు స్టిల్స్ ఇవ్వడం తిరిగి వెళ్లిపోవడంపై కార్యకర్తలు కొంత సహనంగా ఫీలవుతున్నారు.

**అభ్యర్థుల్లో టెన్షన్..**

ప్రధాన పార్టీ అభ్యర్థులు ఎండవేడమి తట్టుకుని తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. కానీ వారి ముందుండి నడిపించే నాయకుడు లేకవ పోడంతో వారు కలవరపడుతున్నారు. కడియం కావ్యకు అంతా తానై ఆమె తండ్రి కడియం శ్రీహరి ప్రచారం చేస్తున్నారు. కానీ, పాత, కొత్త క్యాడర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ విజయ అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అలాగే ఎన్ని కష్టాలు ఎదురైనా బీజేపీ జెండా మోశామని, బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మాపై కేసులు పెట్టి వేధించిన నాయకుడు వెంట నడవలాంటే మనస్సు ఒప్పుకోవడం లేదని కమలం కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్‌ఎస్‌లో కూడా చివరి నిమిషంలో సుధీర్‌కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. అతడు ఆ పార్టీలోని చాలా మంది కార్యకర్తలనే గుర్తుపట్టడం లేదని, అతడిలో చురుకుదనం అగుపించడం లేదని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో పార్టీ పరువు దక్కేలా ఓట్లు దక్కుతాయో లేదో కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో అభ్యర్థులను నడిపించే నాయకుడు ముందుకు రావాలని కార్యకర్తలు వేడుకుంటున్నారు.

# మానుకోటలో ఎవరిది పాగా ..?

మొదటి పేజీ తరువాయి

ఇల్లందు ఖమ్మం లోక్‌సభలో, భద్రాచలం, పినపాక, భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గంలో ఉంది. కానీ అనంతరం ఈ 3 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా 4 అసెంబ్లీ నియోజకవర్గాలతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా ఉంది. ఈ 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కటి తప్పా (నర్సంపేట) అన్ని ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలే కావడం గమనార్హం. నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే జనరల్‌గా ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ 2024 ఎన్నికల బరిలో కాంగ్రెస్ తరుపున బలరాంనాయక్ ఉన్నారు. 15వ లోక్‌సభ ఎంపీగా బలరాంనాయక్ గెలిచారు. 2009 నుంచి 14 వరకు ఎంపీగా పనిచేశారు. ఈ ఎన్నికల్లో బలరాంనాయక్ 3,94,447 ఓట్లు సాధించగా, మహాకూటమి తరుపున సీపీఐ అభ్యర్థి కుంజా శ్రీను 3,25,490 ఓట్లు పొందారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డీ.టీ.నాయక్ 1,45,299 ఓట్లు సాధించారు. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ 68,957 ఓట్ల మెజార్టీ సాధించారు. బలరాంనాయక్‌ది ములుగు జిల్లా మదనపల్లి గ్రామం. ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బీఏ చదివారు. 2009లో రాజకీయాల్లోకి రాకముందు పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేశారు. 2009 మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసి గెలుపొంది అనంతరం కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. గత 2 ఎన్నికల్లో బలరాంనాయక్ పోటీ చేసినప్పటికి ఓటమి పాలయ్యారు. ఈ సారి బలరాంనాయక్ ఆత్మవిశ్వాసంతో బరిలో నిలుస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఈ అన్ని నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందారు. దీంతో ఈ సారి బలరాంనాయక్ గెలుపు నల్లేరుపై నడకలాగా సాగుతుందన్న ప్రచారం జరుగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ పార్లమెంట్ ఎన్నికల బాధ్యతలు చూస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి సమావేశాలు జరిపారు. బలరాంనాయక్ కూడా ముందు నుంచి ప్రచారం సాగిస్తున్నారు. ప్రస్తుత సిట్టింగ్ ఎంపీగా మాలోత్ కవిత పనిచేస్తున్నారు. ఈ సారి బీఆర్‌ఎస్ అధిష్టానం మరోమారు కవితకే అవకాశం ఇచ్చింది. దీంతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. కవిత మాజీ మంత్రి రెడ్యానాయక్ కూతురు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామం స్వస్థలం. కాంగ్రెస్ తరుపున ఎన్నికల బరిలో నిలిచి 2009 -2014 మహబూబాబాద్ ఎమ్మెల్యేగా కవిత పనిచేశారు. అజ్మీరా చందులాల్‌పై ఆ ఎన్నికల్లో కవిత విజయం సాధించారు. కవితకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత అనంతరం తండ్రి రెడ్యానాయక్‌తో కలిసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌పై కవిత 1,46,664 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2022 నుంచి మహబూబాబాద్ జిల్లా టీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ప్రచారంలో కూడా కవిత వెనుకంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఓట్ల రూపంలో తనకు అనుకూలంగా ఉంటుందని ఆమె గెలుపుపై ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్‌ది వరంగల్ జిల్లా. మల్లెపల్లి గ్రామం. ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో అకాడమిక్ సెక్షన్‌లో విధులు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారు. 2014లో బీఆర్‌ఎస్ తరుపున బరిలో నిలిచిన సీతారాంనాయక్ మహబూబాబాద్ ఎంపీగా గెలుపొందారు. 16వ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌పై 34,992 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇటీవల వరకు ఆయన బీఆర్‌ఎస్‌లోనే కొనసాగినప్పటికి పార్టీలో సముచిత స్థానం లభించలేదని, తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ తరుపున ఎంపీ టిక్కెట్‌ను రెండవ సారి కూడా ఆశించినపప్పటికి అది సాధ్యం కాలేదు. దీంతో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ తరుపున ఎంపీ బరిలో నిలిచారు. బీజేపీ పథకాలే తనను గెలిస్తాయని, మోడీ ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఆయన ఆత్మవిశ్వాసంతో ఉన్నారు.

**-ఎవరు గెలిచినా రెండవ సారి ఎంపీనే**

15వ లోక్‌సభలో (2009 -2014) కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్, 16వ లోక్‌సభలో (2014 -2019) బీఆర్‌ఎస్ అభ్యర్థి సీతారాంనాయక్, 17వ లోక్‌సభలో (2019 -2024) బీఆర్‌ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత మహబూబాబాద్ ఎంపీగా పనిచేశారు. ఈ సారి ఎన్నికల్లో కూడా వీరి ముగ్గురు మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. ఎవరు గెలిచినా రెండవ సారి పార్లమెంట్ గడప తొక్కనున్నారు. దీంతో ఈ ముగ్గురు కూడా ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు 12.88, షెడ్యూల్డ్ తెగలు 37.74 శాతం ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అధిష్టానం ఈ నియోజకవర్గంపై పూర్తి దృష్టి సారించింది. ఆయా పార్టీల అగ్రనేతలు ఇక్కడ గెలుపును సీరియస్‌గా తీసుకుని ముందుకు సాగుతున్నారు. ముగ్గురు కూడా సీనియర్ నేతలు కావడం ఓటర్లు ఈ సారి ఎవరికి బ్రహ్మరథం పడతారన్నది సస్పెన్స్‌గా మారింది.

**-ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు కూడా కాంగ్రెస్ ఖాతాలోనే ..**

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ (కాంగ్రెస్), మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీనాయక్ (కాంగ్రెస్), నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి (కాంగ్రెస్), ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క) (కాంగ్రెస్), పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), ఇల్లందు కోరం కనకయ్య (కాంగ్రెస్), భద్రాచలం డా.తెల్లం వెంకట్రావు (కాంగ్రెస్)లు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరంతా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కావడం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి కలిసి వచ్చే అంశంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు ఈ ఎమ్మెల్యేల నుంచి సపోర్ట్ లభిస్తోందని, బలరాంనాయక్‌కు గెలుపు తథ్యమన్న ప్రచారం హోరెత్తుతోంది. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ఎదురీదుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే చివరికి ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

**-మరో 9 రోజులే ఎన్నికల గడువు**

ఏప్రిల్ 13న సాధారణ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. మరో 9 రోజులే మిగిలి ఉండడంతో మానుకోట రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఇప్పటికే వివిధ పార్టీల తరుపున బరిలో దిగిన అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ప్రచారం గడువు కూడా మరికొద్ది రోజులే మిగిలి ఉంది. నియోజకవర్గం విశాలంగా ఉండడంతో అన్ని ప్రాంతాలలో అభ్యర్థులు పర్యటించలేని పరిస్థితి దాపురించింది. ఇప్పటికే కాంగ్రెస్ తరుపున సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ తరుపున మాజీ సీఎం కేసిఆర్, బీజేపీ తరుపున ఆ పార్టీ పెద్దలు ప్రచారంలో పాల్గొన్నారు. ఆయా పార్టీల బూత్‌కమిటీలు పోలింగ్ బూత్‌ల స్లిప్పులు పంచే పనిలో నిమగ్నమయ్యారు. అధికారికంగా కూడా ఓటింగ్ స్లిప్పులను ఓటర్లకు అందజేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో కోలుకుంటుందా .. లేదా .. అన్నది ప్రశ్నార్థకరంగానే మిగిలింది. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కొన్ని ప్రాంతాలలో ఇంకా పర్యటించనే లేదు. మిగిలిన పార్టీల అభ్యర్థులు పరిస్థితి కూడా కొన్ని కొన్ని ప్రాంతాలలో ఇదే విధంగా ఉంది. ఏదేమైనా ముగ్గురు బలమైన అభ్యర్థులు బరిలో దిగడంతో మానుకోట పార్లమెంట్ ఎన్నికల ఆసక్తికరంగా మారింది. ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

# జనం నుంచి వనంలోకి కారుకొండ సడాలమ్మ ..!

**-తనివితీరా మొక్కులు సమర్పించిన భక్తులు**

**-ఊరూర భారీ ఎత్తున కదలివచ్చిన భక్తజనం**

**-సడాలమ్మ జాతరకు సాయం చేయని ప్రభుత్వాలు**

మేడారం, ప్రభాతవార్త :

గిరిజనులకు ఆరాధ దేవత అయిన కారుకొండ సడాలమ్మ జనం నుంచి వనంలోకి తరలి వెళ్ళింది. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా ఎట్టి వంశస్తులు జాతరను నిర్వహించారు. ఎట్టి వంశస్తులలో ఎట్టి లింగయ్యా వారసుడు ఎట్టి ప్రకాష్, ఎట్టి మహేష్ ప్రధాన పూజారి, ఎట్టి రాములు మొదలగు వారు జాతర నిర్వహణలో కీలకపాత్రను పోషించారు. బుధవారంనుంచి శుక్రవారం వరకు జాతర పండుగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారు శుక్రవారం రోజున గద్దె నుంచి అన్నారం చేరుకుంది. మైపతి వంశస్తుల పూజలు అందుకుని దివెనలను అందించింది. రోజుంతా అన్నారంలోనే మొక్కుబడులు సాగాయి. శనివారం రోజున భూపతిపురం చేరుకుంది. ఎట్టి వంశస్తులైన పూజారులు







దేవతను గద్దెలపై ప్రతిష్ట చేశారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మొక్కుబడులు చెల్లించారు. మైపతి వంశస్తులు దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చారు. కన్నాయిగూడెం, ఉప్పెనపల్లి, ఏటూరునాగారం, పస్ర గ్రామం నుంచి ఉద్యోగులు, మహిళలు తరలి వచ్చారు. మొక్కుబడుల అనంతరం సడాలమ్మ ప్రధాన పూజారులు డోలు వాయిద్యాలతో వన ప్రదేశానికి గుట్టకు కదిలెను. భూపతిపురంలోని ఇంటింటి మహిళలు నీళ్ళారా పోసి ముగ్గతో దేవత దీవెనలు పొంది వన ప్రదేశానికి దేవతను సాగనంపారు. మైపతి అరుణ్‌కుమార్ తన మొక్కుబడులను చెల్లించారు. ఎన్నికలు ప్రచారంలో ఉండగా కారుకొండ సడాలమ్మ జాతర చివరి రోజు అని తెలవడంతో భూపతిపురం సందర్శించారు. అన్నారం గద్దెల వద్ద మొక్కుబడులను సమర్పించి తాను ఎన్నికల్లో గెలుపొంది గిరిజనులకు సేవలందించేందుకు దీవించాలని కోరారు. అక్కడి నుంచి భూపతిపురం చేరుకుని సడాలమ్మకు మొక్కిన మొక్కులను సమర్పించారు. ఆయన వెంట కుంజా కృష్ణారావు, ప్రభాకర్, మైపతి గోపాల్‌రావు, తల్లడి కళ్యాణ్, తదితరులు ఉన్నారు. జాతర నిర్వహణలో గ్రామపెద్దలుగా తల్లడి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బడే రాంబాబు, ఎట్టి నాగేశ్వరరావు, తాటి లక్ష్మయ్య, తాటి మల్లయ్య, ఎట్టి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు. భక్తులకు గద్దెల వద్ద నాయిబ్రాహ్మణులు మద్దూరి రాజు, శేఖర్‌లు, తలనీలాలు చేసేందుకు సేవలందించారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

## గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం పలువురిపై కేసులు నమోదు

*బయ్యారం,మే4,ప్రభాతవార్త*

మండలంలో గుడుంబా గుప్పుమంటూ మందుబాబులకు కిక్కెక్కిస్తుంది. ఇన్నాళ్లు కొంత సైలెంట్‌గా కనిపించినా ఇటీవల యదేచ్ఛగా నాటుసారా బట్టీలు పెడుతున్నారని గుడుంబా త్రాగి ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని సమాచారం అందుకు పోలీసులు శనివారం మండలంలోని గంధంపల్లి గ్రామ శివారులో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 20లీటర్ల నాటుసారా, 200లీటర్ల బెల్లం పానకం ద్వాంసం చేశారు. అనంతరం ఎస్సై మౌలానా మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం అక్రమ రవాణా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అదేవిధంగా గుడుంబా తయారుచేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నాటుసారా తయారుచేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అదేవిధంగా ప్రభుత్వ పథకాలకు వారు



అనర్హులవుతారని హెచ్చరించారు. గుడుంబా నివారణపై స్థానికులకు అవగాహన కల్పించారు. పలువురు గుడుంబా తయారుచేసేవారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపర్తిలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

*ఐనవోలు,మే04,ప్రభాతవార్త*

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కొండపర్తి గ్రామంలో కేంద్ర బలగాలతో పర్వతగిరి సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్తానిక పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐమాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు,ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల నిబంధనలను అతిక్రమించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు.ఈ కార్యక్రమంలో



స్తానిక ఎస్సై గైకాడి అనిల్‌కుమార్,పర్వతగిరి ఎస్సై గుగులోతు వెంకన్న,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియంల రెండవ రాండమైజేషన్ పూర్తి

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త:*



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న, నేపధ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరక శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఐదు అసంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంల రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రాశీణ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ..వరంగల్ పార్లమెట్ నియోజక వర్గ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్ అసంబ్లీ సెగ్మెంట్‌లో గల 295 పోలింగ్ బూత్‌లకు 1106 బ్యాలెట్ యూనిట్లు, 368 కంట్రోల్ యూనిట్లు, 413 వివి ప్యాట్‌లను, పాలకుర్తిలోని 296 పోలింగ్ బూత్‌లకు 1110 బ్యాలెట్ యూనిట్లు, 370 కంట్రోల్ యూనిట్లు, 414 వివిప్యాట్‌లను, వరంగల్ తూర్పులోని 230 పోలింగ్ బూత్‌లకు 862 బ్యాలెట్ యూనిట్లు, 287 కంట్రోల్ యూనిట్లు, 322 వివిప్యాట్‌లను, వర్ధన్నపేటలోని 279 పోలింగ్ బూత్‌లకు 1046 బ్యాలెట్ యూనిట్లు, 348 కంట్రోల్ యూనిట్లు, 390 వివిప్యాట్‌లను, భూపాలపల్లిలోని 317 పోలింగ్ బూత్‌లకు 1208 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 459 వివిప్యాట్‌లను, బియులు, సియులు 125 శాతం, వివి ప్యాట్లు 140 శాతం ఆన్లైన్ ద్వారా కేటాయించడం జరిగిందని, మిగిలిన పరకాల, వరంగల్ పశ్చిమ అసంబ్లీ సెగ్మెంట్లకు ఆదివారం ఇవియంల రెండవ రాండమైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 42 మంది వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పోటిలో ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు బ్యాలెట్ యూనిట్లు కేటాయంచడం జరిగిందన్నారు. అనంతరం తపాల శాఖ పోస్ట్ ద్వారా స్వీకరించే సర్వీస్ ఓటర్ల బ్యాలట్ పేపర్లను భద్రపరిచే బ్యాలెట్ బాక్స్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ శ్రీనివాస్, ఆర్డిఓ సిద్దం దత్తు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, విజయ్ సాగర్ పోటీలో ఉన్న రాజకీయ పార్టీల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరురుగా చెక్ పోస్టును తనిఖీ

*ఆత్మకూరు,మే4,ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భంగా మండలంలోని కటాక్షాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసన చెక్ పోస్టును శనివారం పరకాల ఏసిపీ కిషోర్‌కుమార్ తనిఖీ చేశారు ఈసందర్భంగా వాహనాల తనిఖీల రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ క్రాంతికుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంజీఎం పిడియాట్రికన అత్యవసర ఐసియు విభాగంలో నిర్లక్ష్యం

*వరంగల్ కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త:*

వరంగల్ ఎంజీఎం పీడియాట్రికన కేర్ యూనిట్ ఐసీయూ/హెచ్.డి.యు అత్యవసర పిల్లల విభాగంలో ఎంజీఎం ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణితో పిల్లలు వారి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నరు. వేసవికాలం కావడంతో ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో చిన్న పిల్లలకు సరియైన వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎంజీమ్ లోనే పిల్లల వార్డులో ఏసీలు పనిచేయక పసికందులతోపాటు వైద్యులు సైతం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రత పెరుగుతుండడంతో చిన్నపిల్లలకు చికిత్స అందించ క్రమంలో వైద్యులు జూనియర్ పిజీలు చెమటలతో తడిసిపోతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా సరైన వసతులు లేక ఇలా సరైన వసతులు లేకపోవతడంతో ఒకపక్క పిల్లలు వారి తల్లిదండ్రులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పిల్లల వార్డులోన ఇలా ఉంటే? చెప్పుతే ఏమంటారోనే భయంతో చెప్పలేక వారికి వారే లోలోపన ఒకరినొకరు చెప్పుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్దతిక్కుగా వైద్య సేవలు అందించే ఇంజిన్ ఆసుపత్రిలో ఎంతోమంది పేద మధ్యతరగతి కుటుంబాలు వైద్యం కోసం వస్తుంటారు. అందులో వివిధ రకాల వ్యాధులతో చిన్న పిల్లలను పట్టుకుని బిక్కుబిక్కుమంటూ ఏడుస్తూ వారి బోధనను ఎవరికి చెప్పుకోలేక బాధపడుతూన్న క్రమంలో ఇలా ఏసీలు పనిచేయకపోవడంతో అందులో ఉండే ఇతర సామాగ్రి, మిషన్‌లు వేడికి షార్ట్ సర్క్యూటివ్ జరిగే అగ్నిప్రమాదం జరుగుతే పరిస్థితి ఏంటని అక్కడ ఉన్నటువంటి పిల్లల తల్లిదండ్రులు, బంధువులు అంటున్నారు. లక్షల విలువ చేసే మిషన్లు ఉన్నాయని వాటికి చల్లని గాలి లెదుకుంటే అవి పాడైపతే భారీ నష్టం జరుగుతుందని అంటున్నారు. తక్షణమే పీడియాట్రిక్ ఐసీయూ విభాగంలో ఎంజీఎం కార్యనిర్వాహణ అధికారి పనిచేసే ఏసీలు అందుబాటులోకి తీసుకురావాలని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## ఇద్దరు వ్యక్తుల వద్ద ఒక లక్ష 53 వేలు పట్టుకున్న పోలీసుల

*కొత్తగూడ మే 04 ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల దృశ్య గూడూరు సిఐ బాబురావు ఆదేశాలతో మండలంలోని గుంజేడు వాగు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఎలాంటి ధృపత్రాలు లేకుండా ఇద్దరు వ్యక్తులు అనుమానప్పదంగా కనబడితే వాహనం ఆపి తనిఖీ చేయగా వారి బ్యాగులో రూ.1.53 వేల దొరికాయని,స్థానిక ఎస్సై దిలీప్,గూడూరు ఎస్సై విశ్వతేజ తెలిపారు .ఆవ్యక్తులను విచారించగా భువనగిరి జిల్లాకు చెందిన జనగం మహేందర్‌రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి వృత్తి వ్యాపారి వద్ద రూ.93 వేలు కొత్తగూడ మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన లునావత్ పరమేష్ తండ్రి పంతుల్య వద్ద రూ.60 వేలు పట్టు కోవడం జరిగిందని,అటి డబ్బులను పంచనామ చేసి ములుగు కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ కి పంపించడం జరిగిందని తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో బాలుడి మృతి

*కురవి,మే4,ప్రభాతవార్త*



విద్యుదాఘాతంతో బాలుడు మృతిచెందిన విషాధకర సంఘటన మండలంలోని కందికొండ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కందికొండ గ్రామానికి చెందిన నీలారపు అఖిల్ తమ ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు విద్యుత్ ప్రసారం కావడంతో అది గమనించిన అఖిల్ ఫ్యాన్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అఖిల్ అందరితో కలుపుగోలుగా ఉండేవాడని ఈ యేడాది పదొవ తరగతి పూర్తిచేశాడని తెలిపారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

పరామర్శ: కాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతుడు అఖిల్‌కు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట సీరోలు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మలిశెట్టి వేణు, పార్టీ నాయకులు ఉన్నారు.

## గెండెపోటుతో యువకుడు మృతి

*ఆత్మకూరు,మే4,ప్రభాతవార్త*

గెండెపోటుతో ఓ యువకుడు మృది చెందిన ఘటన శనివారం ఆత్మకూరు మండలం హౌజూబుజుర్గ గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నిమ్మల మధు వయస్సు(21) అనే యువకుడు టెంట్ హౌజూ పని చేస్తుండగా గెండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకులడంతో స్థానికులు చికిత్స నిమిత్తం అసుపత్రికి తరలించే క్రామంలో మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు.చెతికోందోచ్చిన కోడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీకు మున్నేరురుగా విలపిస్తున్నారు.



# ఉపాధి కూలీలకు వడదెబ్బ అవగాహన

## -ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

కాటారం, మే 4, ప్రభాతవార్త

కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చింతకాని గ్రామంలో శనివారం ఉపాధి హామి కూలీలకు వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. వడదెబ్బ తాకినప్పుడు లక్షణాలు మొదటగా తీవ్రమైన తలనొప్పి వస్తుందని, నాడీ వేగంగా కొట్టుకుంటుందని, నాలుక తడారిపోయి ఎండిపోతుందని తెలిపారు. శరీరంలో నీటి తీవ్రత శాతం తగ్గిపోతుందని, మనిషి పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక పరిస్థితికి చేరడం జరుగుతుందని అన్నారు. వడదెబ్బ తగిలితే చేసే ప్రథమ చికిత్స వెంటనే నీడకు చేర్చి, సదరు వ్యక్తి శరీరాన్ని తడి గుడ్డతో తుడవాలని, ఉప్పు



కలిపిన మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, గ్లూకోజ్ లేదా ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించాలి సూచించారు. ప్రథమ చికిత్స అనంతరం వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలతో భాగంగా బయట ఎండ తీవ్రత బాగున్నప్పుడు అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని, తప్పనిసరిగా బయటికి వెళ్లే పరిస్థితి అయితే టోపి తప్పక ధరించాలని అన్నారు. ఎండకు తట్టుకోనే నూలు వస్త్రాలన ధరించాలని, నీరు ఎక్కువగా తీసుకోవాలని, ఎండ తీవ్రతగా ఉన్నప్పుడు బైకు ప్రయాణాలు పెట్టుకోకూడదని సూచించారు. కార్యక్రమం అనంతరం ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఇట్టి అవగాహన కార్యక్రమంలో స్థానిక మండల వైద్యాధికారిణి డాక్టర్ గీత మరియు ఏఎన్ఎం లక్ష్మి మరియు ఆశలు జయప్రద, నాగమణి పాల్గొన్నారు.




# స్వామి వారి సన్నిధిలో చేనేత కమిషనర్

కాళేశ్వరం, మే 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర చేనేత కమిషన్ అలగు వర్షిని పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు ముందుగా రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. అర్చక స్వాములు ముక్తీశ్వర స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బతో చనిపోయిన బొట్ల పోశాలు కుటుంబాన్ని ఆదుకోవాలి

## -సిపిఎం రాష్ట్ర, జిల్లా

## నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి

రేగొండ, మే 4, ప్రభాతవార్త

మండలం చిన్న కొడపాక గ్రామానికి చెందిన బొట్ల పోశయ్య ఎండ దెబ్బకు గరై శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. శనివారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ్ రెడ్డి లు పోశయ్య కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తీవ్రమైనటువంటి ఎండలు వస్తున్నాయి అని అన్నారు. ఎండ దెబ్బ తగిటి



బొట్ల పోచయ్య మరిణించడంతో ఆ కుటుంబం బజారున పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. పోశయ్య కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దుక్క శోకంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సారంపల్లి వాసుదేవ్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.సుక్కయ్య, రాగుల రమేష్, గొడుగు ఎంకటి, వెలిశెట్టి రాజయ్య, సకినాల మల్లయ్య, ఆతుకూరి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు డి. రాజేందర్, కోకిల చంద్రమౌళి ఉన్నారు.

# నాటు సారా తయారు

# చేస్తే కఠిన చర్యలు తప్పవు

## -కాటారం ఇన్స్పెక్టర్ టి. నరేందర్

## -అడ్వాల పల్లి అటవీ ప్రాంతంలో దాడులు

మల్హర్‌రావు, మే 4, ప్రభాతవార్త



మండలంలోని అద్వాలపల్లి మరియు దుబ్బపేట గ్రామాల సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. సంఘటన స్థలంలో 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 2600 లీటర్ల పులియబెట్టిన చక్కర ద్రావణాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ దాడులలో మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని, గుడుంబా తయారుచేసి ప్రజల ప్రాణాలకు హాని కలగజేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో కానిస్టేబుల్ వెంకటరాజు, కోటేశ్వర్, రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి (టిపిజేఏసి)

## -కాటారంలో కరపత్రాల ఆవిష్కరణ

కాటారం, మే 4, ప్రభాతవార్త

గత పదేళ్లగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేసిన నిరంకుశ, ప్రజావ్యతిరేక పాలనను, అవినీతిని ప్రజలు ప్రశ్నించండి, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి జిల్లా ప్రజలకు టిపిజేఏసి రాష్ట్ర నాయకులు రమాదేవి పిలుపు..తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపిజేఏసి) ఆధ్వర్యంలో రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మే 2 నుండి మే 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కరపత్రాలు కాటారంలో విడుదల చేయడం జరిగింది. సమావేశంలో కరపత్రాల ఆవిష్కరణలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర కో కన్వీనర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ కో కన్వీనర్ రమాదేవి మాట్లాడుతూ ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికలలో ప్రచారం లో కి తీసుకు రాకుండా, బిజెపి నాయకులు, ముఖ్యంగా దేశ ప్రధాని మోడీ ముస్లీంలు, మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ, చర్చను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని, నిరుద్యోగం ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రజలు నిత్య జీవిత సమస్యలతో పోరాడుతున్నారని, కానీ వీటిని పట్టించుకోకుండా, మతం, దేవుడు, ముస్లిం ప్రజలపై విద్వేషం పునాదిగా మోడీ ప్రచారం సాగిస్తున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు



తిప్పికొట్టాలని ఆమె పిలుపు ఇచ్చారు. బిజెపి నాయకులు నైతిక విలువలు కూడా విస్మరిస్తున్నారని, బెంగుళూర్ లో బిజెపి భాగస్వామ్య పార్టీ నాయకుడు ఎంపి స్త్రీలపై జరిపిన అత్యాచారాలు జుగుప్సాకరంగా ఉన్నాయనీ, అటువంటి వ్యక్తికి మోడీ ప్రచారం చేశాడని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మత సామరస్యంతో శతాబ్దాల పాటు జీవించారని, ఇప్పుడు ఆ సామరస్య వాతావరణాన్ని బిజెపి నాయకులు విద్వేశంతో నింపుతున్నారని, ప్రజలు వాళ్ళ మాయలో పడకుండా ఉండాలని ఆమె కోరారు. గత పది సంవత్సరాల నుండి దేశంలో రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా 2019 సంవత్సరం ఎన్నికల్లో గెలిచిన వెంటనే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకు వచ్చారు. రైతాంగ ఉద్యమ ఫలితంగా గత మూడు సంవత్సరాల క్రితం ఈ నల్ల చట్టాలను రద్దు చేస్తూ ప్రధాని మోడీ రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తానని చెప్పి మోసం చేశారు. ఈ హామీలు అమలు చేయనందున, బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. మోడీ ఆర్థిక విధానాల వల్ల కోట్లాది మంది బిలియనీర్లుగా మారారని, దేశ సంపదను దోచుకున్నారని, మిగిలిన ప్రజలు పేదరికంలో కూరుకుపోయారని, దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగిపోయాయని విమర్శించారు. ఏ సమయంలో బిజెపి ని కేంద్రంలో మళ్లీ అధికారంలో రాకుండా, ప్రజలు చిత్తుగా ఓడించాలని ఆమె పిలుపు ఇచ్చారు. దేశమంతా ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో బిజెపి వ్యతిరేక గాలులు వీస్తున్నాయని, అందుకే మోడీ మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి పూనుకుంటున్నాడని అన్నారు. దక్షిణాదిలో బిజెపికి ఏ మాత్రం స్థానం లేకుండా చేయాలని ఆమె కోరారు. స్థానిక యాత్రలు, ర్యాలీలు,సభలు, పత్రికా విలేఖరుల సమావేశాల రూపంలోనూ,కరపత్రాలు, పోస్టర్ల ప్రచారం రూపంలోనూ, వాస్తవ పరిస్థితులను, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించవలసిన అవసరాన్ని ప్రజలలోకి తీసుకువెళ్తామని అన్ని మండల కేంద్రాలలో సమావేశాలు ఉంటాయని ఈ ప్రజార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు పీక కిరణ్ అక్కల బాపు దయ్యం పోచయ్య వావిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ దీక్షలో

# పాల్గొన్న దండు రమేష్

## -రాజ్యాంగ మార్పుతో దళితులకు తీవ్ర నష్టం

మల్హర్‌రావు, మే 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్ శనివారం హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం రాష్ట్ర చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ కు పూలమాల వేసి రక్షణ దీక్షను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మరియు రాజ్యాంగంలో పొందుపరిచిన బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లను రక్షించుకోవలసిన బాధ్యత దళిత జాతిపై ఉందని అన్నారు. రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల తొలగింపు అంశం తీవ్ర అభ్యంతరకరమని దండు రమేష్ అన్నారు.



# వంగరలో విషాధఛాయలు

**-నేలకొరిగిన అరుణ కెరటానికి అంతిమయాత్ర**

**-భారీగా తరలివచ్చిన దళిత లిబరేషన్ ఫ్రంట్ అమరవీరుల బంధుమిత్రులు పౌర హక్కు సంఘం**

**-డబుల్ ఇంజన్‌తో బీజేపీ బూటకపు ఎన్కౌంటర్లు**

**-పౌర హక్కు సంఘం నేత కుమారస్వామి**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన ఎన్కౌంటర్‌లో వంగర గ్రామానికి చెందిన కాశవేన రవి అలియాస్ వినయ్ ఎన్కౌంటర్‌లో మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఐదు రోజుల అనంతరం రాష్ట్ర మావోయిస్టు నేత రవి అలియాస్ వినయ్ మృత దేహం శనివారం చేరుకోగా అమరవీరుల బంధుమిత్రుల సంఘం పౌర హక్కుల సంఘం, దళిత లిబరేషన్ ఫ్రంట్ ఇతర ప్రజా సంఘ నాయకులు ఆయన మృతదేహానికి నివాళులర్పించి ఘనంగా అంతక్రియలు నిర్వహించారు. అనంతరం పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ.. రవి తండ్రి సింగరేణిలో పనిచేస్తుండగా సికాసభావాలకు ఆకర్షితుడై 33 ఏళ్ల క్రితం మావోయిస్టు రంగం చేరి అంచలంచెలుగా దండకారణ్య డివిజన్ కమిటీ సభ్యుడు వరకు ఎదిగాడని, ఆదివాసుల హక్కుల కోసం పెట్టుబడిదారీ వ్యవస్థపై అనునిత్యం పోరాటం చేసినాడని, బూటకపు ఎన్కౌంటర్‌తో 33 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం ముగింపు పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.




ఆపరేషన్ కగారు ద్వారా డ్రోన్లు ఉపయోగించి నక్సల్ స్థావరాలను గుర్తించి విష రసాయనాలు స్ప్రే చేస్తూ స్పృహ కోల్పోయేలా చేసి బూటకపు ఎన్కౌంటర్ చేశారని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్‌తో అడివిలోని 300 రకాల కన్య సంపదను స్వదేశీ కార్పొరేటర్లకు ఇవ్వడానికి సరిహద్దుల్లో ఉండాల్సిన సైన్యాన్ని అడవుల్లో ఉన్న ఆదివాసుల మీదకి ఊచకోత కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పైసా చట్టం ఆర్టికల్ 5,6 షెడ్యూల్ తక్షణమే అమలు చేసి ఆదివాసుల హక్కులను కాపాడుతున్న బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ప్రజాస్వామ్యానికి హక్కులను సమన్వయ సంఘం దేశవ్యాప్తంగా చేస్తున్న డిబేలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు.

# అచ్యుతాపురం గ్రామంలో ఫీవర్ సర్వే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అసంటూమ్యాటిక్ (లక్షణాలు లేకుండా మలేరియా వ్యాధి ఉండడం) ఫీవర్ సర్వేను శనివారం నిర్వహించారు. జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి ఆదేశాలతో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వేను నిర్వహించారు. సర్వే 107 మందికి రక్తపీతలు సేకరించి రక్తపరీక్షలను నిర్వహించారు. ఎవరికి మలేరియా నిర్ధారణ నమోదు కాలేదని ఈ వైద్యసిబ్బంది తెలిపారు. తీసిన రక్తనమూనాలను ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని, లక్షణాలు లేకుండా మలేరియా కేసులు ఉన్నట్లయితే ముందస్తుగా గుర్తించి తగిన మందులు అందిస్తున్నామని డా.పుల్లారెడ్డి తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఎంటీఎస్ రామకృష్ణ, ఏఎన్ఎం అనిత, పలువురు ఆశావర్కర్‌లు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌ను ఓడించాలి.. కేసీఆర్ డౌన్‌డౌన్

**ఎన్టీఆర్ సాక్షిగా నామకు పరాభవం**

ఖమ్మం బ్యూరో, మే4, ప్రభాతవార్త:

బీఆర్ఎస్‌ను ఓడించాలి కేసీఆర్, కేసీఆర్ డౌన్ డౌన్.. బీఆర్ఎస్‌ఓళ్లు మా ఆఫీసుకు రావద్దు... టిడిపిని నాశనం చేసింది కేసిఆర్‌రే...ఏముఖం పెట్టుకొని మా ఆఫీసుకు వచ్చారంటూ టిడిపి కార్యకర్తలు గర్జిస్తూ తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు.ఇది ఎక్కడో కాదు జిల్లా కేంద్రమైన ఖమ్మంలో శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు టిడిపి కార్యాలయానికి వెళ్లి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించాలంటూ ప్రసంగిస్తుండగా ఒక్కసారి టిడిపి కార్యకర్తలు నిరసనగళం ఎత్తి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వాసిరెడ్డి భాస్కర్ అనే డిడిపి కార్యకర్త నామ రాకను వ్యతిరేకిస్తూ తన చెప్పుతో తానే కొట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.దీంతో సభ రసాబాసాగా మారింది. టిడిపిలో పదవులు పొంది లబ్ది చెందిన వారే మా పార్టీని కేసీఆర్ కాళ్లకాడా తాకట్టు పెట్టారని ద్వజమెత్తారు. టిడిపిని రాష్టంలో నాశనం చేసింది కేసీఆర్, కేటిఆర్ అంటూ విమర్శించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని సమాజంలోని



పేదవర్గాలకు టిడిపి ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు. దీంతో ఒక్కసారిగా రెచ్చిపోయిన కార్యకర్తలు పార్టీని వదిలి కేవలం పదవులు కోసమే పార్టీని ఎందుకు మారారని నిలిదిశారు.బీఆర్ఎస్ తెలంగాణలో టిడిపి పతనం కోరుకుంటుందని అలాంటి పార్టీకి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు.కేసీఆర్,కెటిఆర్ పదవిలో ఉన్నన్ని రోజులు నియంతలవలే వ్యవహరించి టిడిపిని, టిడిపి కార్యకర్తలు అణిచివేశారని విమర్శించారు.చంద్రాబాబునాయుడుని జైలుకు పంపితే తెలంగాణలో కనీసం నిరసన కూడా చేయడానికి అనుమతించకపోగా నిరసనకారులపై లాఠీ చార్జి చేసి జైళ్లకు పంపారని ద్వజమెత్తారు.ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసేది లేదని తెల్చిచెప్పారు.చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్టానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణకు ఎంతో అభివృద్ధి చేసి, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. టిడిపి పేదలు, బడుగులు,బలహీన వర్గాల పార్టీ అని బిఆర్ఎస్ దొరలపార్టీ అని విమర్శించారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెల్చిచెప్పారు.టిడిపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వాసిరెడ్డి రామనాధం జోక్యం చేసుకొని కార్యకర్తలను శాంతింపచేశారు.తదనంతరం కొదిసేపు నామనాగేశ్వరరావు ప్రసంగించి బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కోరుతూ కార్యాలయంలో ఉన్న సంతకాల పుస్తకంపై సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, రంజిత్ చౌదరి, తాళ్లూరి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి రవాణాకు పాల్పడుతున్న నలుగురి అరెస్టు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



చింతపండు, యూనియా బస్తాల మధ్య గంజాయి రవాణాకు పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేసి వీరినుండి పోలీసులు రెండులక్షల 35వేల రూపాయల విలువైన 9 కిలోల 500 గ్రాముల గంజాయితో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, చింతపండు బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన వారిలో ఈదర కృష్ణనాగేశ్వర్‌రావు, ఆనుమొలు వెంకటరమణ, మహ్మద్ అబ్దుల్ రహీమ్, శ్రీకర్ త్రిపాటిలు ఉండగా ఆంధ్రప్రదేశ్ సీలేరుకు చెందిన సురేష్ పరారీలో ఉన్నాట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. నింధితులపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్ఐ శ్రావణ్‌కుమార్‌తో పాటు హనుమకొండ పోలీస్టేషన్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

## 2013 పిఆర్‌సి డబ్బులు వెంటనే చెల్లించాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మధ్యాహ్నం వరంగల్ టూ డిపోలో నల్ల బ్యాడ్జీల్లో ఆర్టీసి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసిని, ఆర్టీసి కార్మికులను 10 సంవత్సరాలు నట్టేట ముంచిందని ఆ ప్రభుత్వాన్ని బొందపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫేస్టోలో చెప్పిన విధంగా ఏ ఒక్క హామీ అమలు జరగట్లేదని, తక్షణమే ముఖ్యమంత్రి కల్పించుకొని 2013 ఆర్పీఎస్ బాండ్ డబ్బులతో పాటు మిగతా ఆర్టీఇ కార్మికుల సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌లతో పాటు ఎం. శంకర్‌రావు, విజయ, సునీత, పుష్ప, బిఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ దీక్ష స్వాములకు భిక్ష

పరకాల, మే 4, ప్రభాతవార్త

పరకాల పట్టణ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బండి రమేష్ గౌడ్ హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి,ఆంజనేయ స్వాములకు స్వయంగా వడ్డన చేశారు.శనివారం ఆయన నివాసంలో ప్రత్యేకంగా హనుమాన్ పూజలు నిర్వహించారు.భజన కార్యక్రమాల అనంతరం హనుమాన్ దీక్ష భక్త స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ హనుమాన్ దీక్ష స్వీకరిస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు.దైవ చింతనతో పాటు ఆరోగ్యాంగా ఉండవచ్చునని,అందరం సమానమని తెలిపి,ఆధ్యాత్మికతతో గడపడం సంతోషంగా ఉందని చెప్పారు.భజన కార్యక్రమాలు, దేవునికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.



# ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఇల్లెందు తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపి ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తీరును సిబ్బందని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు, సమస్యలను తలెత్తకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నిర్వహించాలని అందుకు సంబందించిన పలు సలహాలు, సూచనలను సిబ్బందికి సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలకు జిల్లాలో మొత్తం 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా వయోవృద్ధులకు సంబందించి ఇంటివద్దకు వెళ్లి ఓట్లు వేయించే ప్రక్రియ సైతం కొనసాగుతుందని ఇప్పటికే 50శాతం ఓటింగ్ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలకు సంబందించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. జిల్లాలో 1105 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. 239s సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి అందుకు సంబందించిన ఏర్పాట్లను సైతం పూర్తి చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో నిఘాకెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. లైవ్ ద్వారా ఎన్నికల సరళిని సులభతరంగా క్షణ్ణంగా పరిశీలించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్‌కు సంబందించి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇల్లెందు తహసిల్దార్ రవికుమార్, రిటర్నింగ్ అధికారి కాశయ్యతో కలెక్టర్ సమావేశమై ఎన్నికలపై చర్చించారు. అనంతరం సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్‌రూంను సైతం వారు పరిశీలించారు.

# భగీరథ లీకేజీపై కలెక్టర్ ఆగ్రహం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని కోర్టు సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయమై ఇల్లెందు తహసిల్దార్ రవికుమార్‌కు ఉదయాన్నే ఫోన్ చేసి పైప్‌లైన్ లీకేజీ ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడి లీకేజీ మరమ్మత్తులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో తహసిల్దార్ రవికుమార్ పైప్‌లైన్ లీకేజీ ప్రదేశాన్ని పరిశీలించి మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడగా వాటర్ ప్రెషర్ ఎక్కువ కావడం వల్ల పైప్‌లైన్ లీకేజీకి గురైనట్లు తెలుపగా పది రోజుల్లో మరమ్మత్తు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తహసిల్దార్ రవికుమార్ జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తహసిల్దార్‌కు ఆదేశించారు. అవసరమైన వేసవి దృష్ట్యా గ్రామపంచాయతీలకు ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అందుకు సంబందించిన చర్యలు వెంటనే చేపట్టాలని ఇల్లెందు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో తహసిల్దార్‌ను ఆదేశించారు.



# మండుతున్న ఎండల దృష్ట్యా పనివేళలు మార్చరూ!

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి ఉపరితల గనుల్లో మండుతున్న ఎండల దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఫలితంగా కార్మికులు అస్వస్థతకు గురవుతున్నారని కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా పనివేళల్లో మార్పులు చేయాలని ఏఐటియూసీ ఆధ్వర్యంలో గనులు, విభాగాల్లో శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు దాసరి రాజారాం, గడదాసు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వందేళ్ల తర్వాత ఈ యేడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఫలితంగా ఉపరితలగనుల్లో, సీహెచ్‌పీ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు తీవ్ర ఉష్ణతాపంలో పనిచేయాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కొంత మంది కార్మికులు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతేడాది ఏప్రిల్ మాసంలోనే ఉష్ణోగ్రతల నేపథ్యంలో పనివేళల్లో మార్పులు చేశారని కానీ ఈ సంవత్సరం మే మాసం వచ్చిన అందులో రికార్డు స్థాయిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఒక వైపు ప్రభుత్వం, వాతావరణ శాఖ సూచిస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోకపోవడంపై ఆంతర్యమేమిటోనని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల కార్మికులకు ప్రాణాపాయం. అస్వస్థతకు గురైతే అందుకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకుని పనివేళల్లో మార్పులు చేయాలని ఇప్పటికే పలుమార్లు విన్నవించామని పేర్కొన్నారు. లేని పక్షంలో యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేకేసీ, సెక్యూరిటీ, సీహెచ్‌పి తదితర విభాగాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## పని వేళలు మార్చాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

వేసవి దృష్ట్యా సింగరేణిలో పని వేళలు మార్చాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఓసిపి 3లో శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని మొదటి షిఫ్ట ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 4గంటల నుంచి రాత్రి 11గంటల వరకు మార్చి కార్మికులు అస్వస్థతకు, ప్రమాదానికి గురికాకుండా పని వేళలు మారుస్తూ సర్క్యులర్ జారీ చేసి, ఎండలు తగ్గు ముఖం పట్టే వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు బి.శాంసన్, ఎజ్జ రాజయ్య, మోటపలుకుల మహేందర్, పి.సంపత్, మహమ్మద్ అలీ, కృష్ణ, రామయ్య కుమార్, మోహన్ తదితరులున్నారు.

## లక్ష్యానికి మించి ఉత్పత్తి సాదించిన ఇల్లందు ఏరియా : జీఎం జాన్ ఆనంద్

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త4:



ఇల్లందు ఏరియా ఏప్రిల్ నెలకు సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యానికి మించి బొగ్గు ఉత్పత్తిని సాధించిందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం ఆయన ఏప్రిల్ నెలలో సాధించి బొగ్గు ఉత్పత్తి, రవాణకు సంబంధించిన వివరాలను తెలిజేశారు. ఈ సందర్బగ ఆయన మాట్లాడుతూ, నిర్దేశితబొగ్గు ఉత్పత్తి లక్ష్యం 3.05లక్షల టన్నులగాను, 3.29లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగ, రైల్వే ద్వార 1.05లక్షల టన్నులు, రోడ్డు మార్గంలో 0.42లక్షల టన్నుల బొగ్గును రవాణ చేసినట్లు తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగ సంస్థ పనిచేస్తుందన్నారు. ఇందకు సహకరించిన కార్మికులు, అధికారులు, యునియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సువర్చల ఆంజనేయ ఆలయానికి రూ.లక్ష విరాళం

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త4:



24ఏరియాలోని సువర్చల సమేత ఆంజనేయస్వామి ఆలయంకు పౌర విమాన మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న సమితబ్ సర్కార్ తన వంతు సహాయాంగాగారు. లక్ష పదకొండు వేల పదహార్లు విరాలంగ ఇచ్చారు. గత కొన్ని నెలల క్రితం ఈ ఆలయాన్ని సందర్శించిన ఆయన తను అకున్నది సాదించంటతో మొక్కుతీర్చుకునేందుకు వచ్చి శనివారం ఆ మొత్తాన్ని ఆలయ పూజారీ, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగ కమిటీ వారు దాతకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శ్రీనివాస చార్యులు, సభ్యులు అంజిరెడ్డి, దాట్ల వెంకన్న, కమరాజు, శ్రీను తదితరుల పాల్గొన్నారు.

## గాలి భీభత్సంతో కుప్పకూలిన ఇళ్లు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు మండల వ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులు భీభత్సం సృషించాయి. వేగంగా వీచిన ఈదురుగాలులతో అక్కడక్కడ చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. ఒకానోక ఆకాశమంతా మేఘావృతం కావడంతో వర్షం పడుతుందని భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం పొందవచ్చని ప్రజలంతా భావించినా అలా అక్షింతల వలె చినుకులు పడి మబ్బులు ముఖం చాటేయడంతో మరల బానుడు తన ప్రతాపాన్ని చూపించ సాగాడు. ఈక ఈదురు గాలులు సృష్టించిన భీభత్సంతో పోలారం గ్రామపంచాయతీ శీతలతండా గ్రామంలోని ఓ రేకుల ఇల్లు పూర్తిగా నేలమట్టమయ్యింది. దీంతో ఇంట్లోని సమాన్లన్ని దెబ్బతినడంతో బాధితుల రోధనలు మిన్నంటాయి. తమకునిలువ నీడలేకుండా పోయిందని ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## వడగళ్ల వాన.. ఈదురు గాలులతో నష్టపోయిన ఆదివాసీలు



*పాల్వంచ రూరల్, మే 4 - ప్రభాతవార్త:*

వడగళ్ల వాన, ఈదురు గాలుల వల్ల ఆదివాసీలు నష్టపోయారని, వారిని ఆదుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ అనుబంధం ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాయంత్రం కురిసిన వర్షంతో సీతారాంపురం గ్రామాన్ని సందర్శించి ఆదివాసీ పేలను కలిసి వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.



చాలామంది ఆదివాసీలు పూర్తిగా నిరాశ్రయులయ్యారని అన్నారు. ఆదివాసీ పెద్దలు ఆరుగాలం కష్టపడి ఇంట్లో దాచుకున్న ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు తడిసి పాడైపోయానని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రరమంలో నీలం భాస్కర్, మడివి దేవా, ముచ్కి గంగ, అంజలి, సునీల్, భద్ర, ఇడమమ్మ, దేవి, సుక్కమ్మ, భారతి, నరేష్, ఉమేష్‌లు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

*మహబూబాబాద్,మే4,ప్రభాతవార్త*




మానుకోట పట్టణ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు టౌన్ సిఐ పెండ్యాల దేవెందర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం డిపో మేనేజర్‌తో కలసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు మండుతుండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులు, ఆర్టీసి సిబ్బంది చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, పోలీస్, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు



*కురవి,మే4,ప్రభాతవార్త*

మండలకేంద్రంలో శనివారం విద్యుత్ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిఈ విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాధాలు జరుగకుండా ఎప్పటికప్పుడు విద్యుత్‌తో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని వృదాచేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. మండల విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శిగా ప్రశాంత్‌నాయక్



*పాల్వంచ, మే 4 - ప్రభాతవార్త:*

బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ స్వగృహంలో శనివారం గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు బోడా సురేందర్ నాయక్ పాల్వంచ పట్టణానికి చెందిన ప్రశాంత్‌నాయక్‌ను గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందించారు. జిల్లా గిరిజన మోర్చ కార్యదర్శిగా రెండోసారి నియమితులైన ప్రశాంత్ నాయక్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బోడా సురేందర్ నాయక్‌లు సన్మానించారు. తనపై నమ్మకంతో రెండోసారి కూడా బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కారర్యక్రమంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బైరి నర్మలాదేవి, నందిగం వెంకటరమణ, రాధ, వెంకటమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మైసూర్‌పులి టిప్పు సుల్తాన్ పుస్తకావిష్కరణ



*పాల్వంచ రూరల్, మే 4 - ప్రభాతవార్త:*

నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్ ఆధ్వర్యంలో మైసూర్ పులి టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని ఆవిస్కరించారు. శనివారం టిప్పు సుల్తాన్ 225వ వర్ధంతి సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన టైగర్ ఆఫన మైసూర్ టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆవిష్కరించారు. నేతాజీ యువజన సంఘం సేవలను అభినందించారు. మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక ఆవిష్కరణల రూపంలో ప్రజలలో తీసుకొచ్చి వారి ధైర్య సాహసాలు స్మరింపజేయడం గొప్ప విసయం అని అన్నారు. ఉత్తర భారతాన్ని హస్తాగతం చేసుకున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, దక్షిణ భారతాన్ని ఆక్రమించుకోవడానికి కుట్రలు, కుయుక్తులు పన్నుతున్న సందర్భంగా సామ్రాజ్యవాద శక్తుల రాజ్య విస్తరణ కాంక్షను బహిర్గతం చేస్తూ స్వదేశీయులను ఏకం కమ్మని పిలుపునిచ్చిన దార్శనీకుడు టిప్పు సుల్తాన్ అన్నారు. ఈకార్యక్రమంలో రషీద్, ఎండీ మంజూర్, సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, భద్రం, సాంబయ్య, కొమర్రాజు విజయ్, ఒలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సేవా దృక్పథం

### -ట్రాఫిక్ పోలీసులకు చల్లని పానియాలు అందజేత



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే4,ప్రభాతవార్త*

ప్రజల రక్షణ కోసం మండుటెండలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు నలుగురు చిన్నారులు చల్లని పానియాలు అందజేసి ఆదర్శంగా నిలిచారు. చిన్నారులు వీరంటి భవజ్ఞ, వీరంటి రిషి, జిన్నారెడ్డి ప్రశంస, జిన్నారెడ్డి అద్వైతలు తమ తల్లిదండ్రులు ఖర్చుల కోసం ఇచ్చిన డబ్బులను కిడ్డిబ్యాంకులో దాచుకొని శనివారం ఆ డబ్బులతో ఎర్రని ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు వాటర్‌బాటిల్స్, ఓఆర్ఎస్, మజ్జిక ప్యాకెట్లు అందజేశారు.

## ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకున్న వయో వృద్ధులు

*ఏటూర్‌నాగారం, మే 3, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో శనివారం ఇంటి వద్దనుండే ఐదుగురు వయో వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎన్నికల అధికారి హోం ఓటింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పి.డబ్ల్యూడి నోడల్ అధికారిణి స్వర్ణలత స్థానిక సిడిపివో, హేమలత, టీమ్ సభ్యులు వయోవృద్ధులైన ఓటర్ల ఇళ్ల వద్దకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, బీఎల్ఓలు సరోజ, లలిత కుమారి, పోలింగ్ అధికారి అశ్విన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి జేసీ పరామర్శ

*ములకలపల్లి, మే 4 ప్రభాతవార్త :*

పిడుగుపాటుకు గురై మృతిచెందిన రైతు కుటుంబాన్ని జిల్లా జాయింట్



కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయశాఖాధికారి బాబూరావులు శనివారం పరామర్శించారు. మండల పరిధిలోని ఒడ్డురామవరం గ్రామానికి చెందిన బోడా శివరామ్ గ్రామంలో వరికల్లం వద్ద కాపలా ఉండగా శుక్రవారం ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి గుగులోత్ శ్రీను గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అల బాధిత కుటుంబాలను పరామర్శించాలని జిల్లా అధికారులను ఆదేశించడంతో జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రైతుల నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. వరికల్లం వద్ద జరిగిన పిడుగుపాటు ప్రమాదం బాధాకరమని, ప్రభుత్వం ఈ విషయంలో రైతులకు అందాల్సిన పథకాలు అన్ని వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతుడు శివరాం కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకుంటుందన్నారు. రైతు పట్టాదారు పాస్‌పుస్తకాలు పరిశీలించిన అధికారులు వీలైనంత త్వరగా రైతుబీమా వచ్చేలా చర్యలు తీసుకుం టామని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సయ్యద్ కుర్షిద్, ఎండి.మర్ఫీద్, మండల వ్యవ సాయ అధికారిణి కరుణామయి, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి స్వీప్ కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు కల్పిస్తున్న సదుపాయాల గురించి జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల ఏర్పాటు, ప్రత్యేక క్యూపద్ధతి, వారిని ఇంటినుంచి పోలింగ్ కేంద్రానికి తీసుకవచ్చేందుకు ఆటో సదుపాయం, పోలింగ్ కేంద్రానికి వచ్చిన తరువాత నడవలేని వారికొరకు వీల్‌చైర్ సదుపాయం తదితర అన్ని సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు. అదేవిధంగా సైన్ లాంగ్వేజ్ ఇన్స్ట్రక్టర్ వినోద్ చేత అంగన్‌వాడీ టీచర్లకు సైన్ లాంగ్వేజ్‌పై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# వీళ్ళూ విలేకరులేనట!

**-కాదంటున్న ప్రెస్ అకాడమీ**

**-వాళ్లే ముందు వరుసలో చెలామణి**

**-వారికి అక్రిడేషన్‌లు ఎక్కడివీ?**

**-ఏండ్లు పని చేసిన ప్రింట్ మీడియాకు అక్రిడేషన్‌లు లేవు**

**-చదువురాని వారు స్టాఫ్ రిపోర్టర్ లే!**

పరకాల-ప్రభాతవార్త:

పరకాలలో విలేకరుల దందా వినూత్న రీతిలో కొన సాగుతోంది. యూట్యూబ్, పిడిఎఫ్ లాంటి పేరుతో పరకాల దాటని ఆ వార్తలను తమ వద్ద ఫోన్‌నెంబర్‌లలో వైరల్ చేస్తూ,నిమిషాల్లోనే మీ వార్త వచ్చేసిదని చూపించి దండుకోవడం రివాజుగా మారింది.వీరిలో కొందరు పదవ తరగతి చదివిన వారు లేరు.వాళ్లకు వారే తగిలించుకన్న కితాబు సీనియర్ జర్నలిస్ట్ అని,ఎంత విడ్డూరం.ఆఆ ఇఈ తెలియని వ్యక్తి కూడా యూట్యూబ్,పిడిఎఫ్‌లలో కొనసాగే వారు కోకొల్లలు.అలాంటి వారే ఇక్కడ జిల్లా స్టాఫర్లుగా కొనసాగుతున్నారు.విలేకర్ల సమావేశం అని పిలువువస్తే వారే ముందు వరుసలో సీట్లను అలంకరిస్తారు.ఆ స్టాఫ్ రిపోర్టర్‌లలో కొందరు మండల స్థాయిలో విలేకరులను నియమించి అక్రిడేషన్ ఇప్పిస్తానని ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.30 నుంచి రూ.40వేల వరకు వసూలు చేయడం ఇక్కడ చర్చనీయాంశం.యూట్యూబ్, పిడిఎఫ్‌కు చెందిన వారు అసలు విలేకరులేకాదని స్పష్టం చేయడం గమనార్హం. అయినా వారికి అక్రిడేషన్‌లు ఎలా వచ్చాయనేది వ్యవస్థలోని లోపాలను సాక్షాత్కరిస్తోంది. ఎవరికి వారే సొంతంగా యూట్యూబ్, పిడిఎఫ్‌లను ఏర్పాటు చేసుకుని పాత్రికేయ వృత్తికే కళంకితులుగా మారారు.సంవత్సరాలు ప్రింట్ మీడియాలో విలేకరులుగగా కొనసాగుతున్న వారికి కేసీఆర్ పాలనలో కొంత మందికే అక్రిడేషన్‌లు అంటూ చాలామంది వలేకరుల అక్రిడేషన్‌లు ఎలా జారీ చేశారనే సందేహాలను పత్రికారంగ విలేకరులు వ్యక్తం చేస్తున్నారు. విలేకర్లు,కంట్రిబ్యూటర్, స్ట్రింగర్ అని గాకుండా ఏకంగా జర్నలిస్టుగా చలామణి అవుతున్న వారిపై నిఘా ఉండాల్సిన అవసరం ప్రింట్ మీడియా కోరుతోంది.అప్పుడే నాలుగవ స్థంభంగా విలసిల్లుతున్న పత్రికా రంగం విలువకు సార్థకత ఏర్పడుతుందని పరకాల ప్రాంత వాసులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రధానోపాధ్యాయులు ఎన్ఎంఎం.స్వామి**

కాజీపేట, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు ఎన్ఎంఎం.స్వామి అన్నారు. కాజీపేట 48వ డివిజన్‌లోని దర్గాలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జాగీర్)లో టెన్త్ మెరిట్ విద్యార్థుల అభినందన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టెన్త్ పరీక్షల్లో 89 శాతం ఫలితాలను సాధించినట్లు తెలిపారు. మెరిట్ సాధించిన విద్యార్థులకు పూర్వ ఉపాధ్యాయులు కె.రవీందర్, అంబా ప్రసాద్‌లు అందించిన రూ.7వేల నగదు ప్రోత్సాహక బహుమతులను అందించినట్లు తెలిపారు. అంతకు ముందు టెన్త్ ఫలితాల్లో 9.7 జీపీఏ సాధించిన నిషాత్ బేగం, 8.7 శాతం సాదించిన పి.చరణ్‌తేజలను ప్రదానోపా ద్యాయులు ఎన్ఎంఎం.స్వామి, కవి, రచయిత శనిగరపు రాజ్‌మోహన్, స్టాఫ్ సెక్రటరీ కె.శ్రీనివాస్, ఉపాద్యాయులు సంతోష్‌కుమారి, సుమలత, సతీష్‌పాల్, సునిత, మహేష్, అంబాప్రసాద్, తల్లిదండ్రులు ఎస్‌కె.ఫరీద్, పి.స్వర్ణలత, పలువురు విద్యార్థులు పుష్పగుచ్చం అందించి



అభినందించారు. ఈ సందర్భంగా కవి, రచయిత, ఆ పాఠశాల పూర్వ విద్యార్థి శనిగరపు రాజ్‌మోహన్ మాట్లాడుతూ..ప్రదానోపాద్యాయులు ఎన్ఎంఎం.స్వామి ఆధ్వర్యంలో ఉపాద్యాయులు పేద విద్యార్థుల కోసం శ్రమిస్తున్న తీరు అభినందనీయమని కొనియాడారు. 9.7, 8.7 శాతం జీపీఏ సాధించేలా కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాద్యాయులందరిని అభినందిస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో దర్గా బడి అభ్యున్నతి కోసం, పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులందరం, దర్గా ప్రజలందరు సహాయ సహకారాలను అందిస్తామిన తెలిపారు.

# ఎడ్యుకేషన్ హబ్‌గా మైలారం గుట్టలు

**-250 కోట్లతో భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు**

**-ఇరిగేషన్, పంచాయితీ రాజ్ అధికారులపై ఆగ్రహం**

**-రేగొండ మండల సభలో ఎమ్మెల్యే గండ్ర**

రేగొండ, మే 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైలారం గుట్టలను ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేసేందుకు సన్నద్ధం చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్యెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా భూపాలపల్లి ఎమ్యెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టెండర్లు అయిన తర్వాత చెరువు పనులు ఎందుకు ప్రారంభించడం లేదని ఐబి అధికారులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని చిన్నకోడపాక పెద్ద చెరువు, రేపాక పెద్ద చెరువు, మడతపల్లి పెద్ద చెరువు మరమ్మత్తుల కోసం ఎలక్షన్ అధికారులతో ప్రత్యేక పర్మిషన్ తీసుకొని టెండర్లు పూర్తి చేశామని వెంటనే పనులు చేపట్టకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయించాలని సూచించారు. మండలంలో కొన్ని గ్రామాల్లో తీగునీరు సరిపోవడం లేదని సభ్యులు తెలపగా వెంటనే బోర్లు మంజూరు చేయించి వేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. సిసి రోడ్డు నిర్మాణాలు పూర్తిచేసిన ఎందుకు బిల్లును ఇప్పించడం లేదా అని పంచాయితీ అధికారులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు తో మాట్లాడుతూ ఎండ తీవ్రత బాగా ఉందని ప్రజలకు అందుబాటులో ఉండి వడదెబ్బ తగలకుండా చూడాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ బిల్డింగుల్లో నడుస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలతో పాటు, కేంద్రియ విద్యాలయం, మహిళా డిగ్రీ కళాశాల భవనాలు నిర్మించేందుకు మైలారం గుట్టల వద్ద 250 ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడి మైలారం గుట్టలను ఎడ్యుకేషన్ హబ్బుగా మారుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 250 కొట్ల రూపాయల నిధులను మంజూరు చేయించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. డిఎంఎప్టి ప్లేట్లెట్ కౌంట్ చేసే మిషన్ తో పాటు, స్కానింగ్ మిషన్ ని కొనుగోలు చేశామని తెలిపారు. విద్యా, వైద్య రంగాలను అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే నా లక్ష్యం అని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సాయిని విజయ, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపీడివో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నాడు పుస్తకం హస్త భూషణం..నేడు చరవాణి

**-తరం మారిపోయింది**

పరకాల-ప్రభాతవార్త:

అలనాడు పుస్తకం హస్త భూషణం అని పండితులు,రచయితలు తదితరులు అనేవారు మరికొందరు ఒక మంచి పుస్తకం మనచేతిలో ఉంటే మంచి స్నేహితుడు తోడు ఉన్నట్లేనని కూడా చెప్పారు.అయితే తరం మారింది. అరచేతిలో వైకుంఠం అనే మాయా దర్పణం జనం చేతిలోకి వచ్చేసింది. క్షణంలో ప్రపంచంలోని ఏ ప్రదేశానికి అయినా వెళ్లి రావచ్చు. ఇంట్లోనే ఉండి కూరగాయల ధరల నుంచి అంతరిక్షం దాకా సమాచారం అరచేతిలోనే సాక్షాత్కరిస్తోంది.ఫలానా ప్రదేశానికి వెళ్లాలన్న చర వాణియే దారి చూపుతుంది.ప్రాణం పోకడ మాటేమో గానీ వాన రాకడ కూడా తెలుసు కోవచ్చు. ఫోన్ ట్రాపింగ్‌ల ద్వారా ఎవరేం మాట్లాడు కుంటు న్నారో తెలుసు కోవచ్చు. ఎవరు ఎక్కడెక్కడ గుమికూడి సమావేశాలు జరుపుకుంటున్నారు తెలుసు కోవచ్చు.విజ్ఞానం ముదిరితే వినాశనం అని ఆనాడు పెద్దలు చెప్పిన మాట ఇది.ప్రస్తుతం కనిపిస్తున్న పరిస్థితులు అలాంటివే అని పలువురు చెబుతున్నారు.ఇంట్లో ఆడుకునే చిన్నారులు సైతం సెల్ ఫోన్ లాక్కొని చూడడం విశేషం.చరవాణి వినియోగంలో చిన్న,పెద్ద, వృ ద్ధులు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు.దింతో ఒకచోట ఉండి మరోచోట ఉన్నానని తప్పించుకునే అవకాశాలు ఎక్కువ. అందుకే ప్రస్తుతం చరవాణి హస్తభూషణమైంది.

# ఎన్నికలంటే ఒకప్పుడు పండుగ

**-నేడు అవి దండుగ ?**

**-సంబరాల్లేని లోక్ సభ ఎన్నికలు**

పరకాల-ప్రభాతవార్త:

ఎన్నికలు అంటే ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఎంతో వేడుకగా ఉండేది.ప్రచార వాహనం వచ్చిందంటే దాని వెనుక పిల్లలు కరపత్రాల కోసం వెంటపడేవారు.కుల సంఘాలు, యువజన సంఘాలు,గ్రామ పెద్దలు వేర్వేరుగా సమావేశమై ఏ అభ్యర్థికి ఓటు వేయాలని నిర్ణయాలు తీసుకునేవారు.ఎన్నికలు జరిగే నాటికి సహపంక్తి లాంటి విందు భోజనాలు ఏర్పాటు చేసేవారు.అలాంటిది ప్రస్తుతం ట్రెండ్ మారిపోయింది.సోషల్ మీడియాలో మాత్రం గడియకో పార్టీ మేసేజ్ వైరల్ కావడం గమనార్హం,సదరు ఫోన్ వ్యక్తి అత్యవసర పనిలో ఉన్నప్పుడు ఫోను రింగ్ అవుతుంది.మీరు ఏ పార్టీకి ఓటు వేస్తారో ఆ పార్టీ అయితే ఒకటి నొక్కండి, ఈ పార్టీ అయితే రెండు నొక్కండి అనే మెసేజ్ అందులో ఉంటుంది.ఈ రోత ఓటరుకు అవసరమా? రాబోయే సర్పంచ్,ఎంపీటీసీ, పురపాలక సంఘం, నామినేటెడ్ పోస్టుల ఎన్నికలలో ఎంపిక కావాలంటే లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడిన వారికే అవకాశం ఉంటుందని ఆయా పార్టీల అదృష్టన వర్గీయులు ఆదేశాలు జారీచేయడం గమనార్హం.దాంతో గ్రామీణ, లోకల్ లీడర్లు ఉదయం,సాయంత్రం వేళల్లో ఇంటింటి ప్రచారం కొనసాగిస్తూ ఉనికి ప్రతిష్టాపించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.ఉదయమే ఇంటి తలుపులు తట్టి నిద్రలేపి మరి తమ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారు.ఇది జనాలకు రోత పుట్టిస్తోందని అంటున్నారు.ఇదిలా ఉండగా పరకాల సెగ్మెంట్‌లో ఆనాటి ఎన్నికల జాతర సందడి కానరాకపోవడం గమనార్హం.

# కల్వర్టు కట్టిన మున్నాళ్లకే శిథిలావస్థకు..

**-నాణ్యతకు తిలోదకాలిచ్చిన గుత్తేదారు**

**-తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**-పట్టించుకోని అధికారులు**

బయ్యారం,మే4,ప్రభాతవార్త



ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అనేక మౌలిక వసతులు వారి దరి చేర్చేందుకు నిధులు వెచ్చిస్తూ గుత్తెదారులకు పనులు అప్పగించింది. కాంట్రాక్ట్ దక్కించుకున్న సదరు గుత్తెదారు మాత్రం అందరు మనవారే అడిగేవారు లేరు అన్న చందంగా పనులు చేస్తూ మా మా అనిపించారు. అధికారులు, గుత్తెదారు కూడబలుక్కొని ఆ బిల్లులు కాజేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే 2021-22ఆర్థిక సంవత్సరంలో వెంకట్రాంపురం నుండి చోక్లతండా వెళ్లే ప్రధాన రహదారి మార్గమధ్యలో దొమ్మరదాని చెరువు నుండి వచ్చేవాగుపై పాత కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో వాహనదారుల ఇబ్బందులు గుర్తించిన అధికార యంత్రాంగం ఆ స్థానంలో ఆర్ అండ్ బి అధికారుల ఆదేశానుసారం కల్వర్టు నిర్మాణానికి రూ.40లక్షల నిధులు ఆనాటి ప్రభుత్వం వెచ్చించి గుత్తెదారుకు సుమారుగా 40లక్షల నిధుల కాంట్రాక్ట్ పనులు అప్పగించడంతో పనులు చేపట్టారు. ఆ పనుల్లో నాణ్యత లోపించడంతో కల్వర్టు స్లాబ్‌పై ఇనుప చువ్వలు తేలి ఉండడంతో అటువైపు వెళ్లే వాహన దారులు, స్థానికులు మండిపడుతున్నారు. అధికారుల అండదండలతో పనులు కాజేసిన గుత్తెదారునికి బిల్లులు చెల్లించినా తూతూ మంత్రంగా పనులు చేయడంతో కల్వర్టు నిర్మాణం మున్నాళ్లకే శిథిలావస్థకు చేరిందని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.

# మత్స్య శాఖ చైర్మన్‌గా ప్రణయ్‌దీప్

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ గోపాల్‌పూర్‌కు చెందిన దారబోయిన ప్రణయ్‌దీప్‌ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్(మత్స్యశాఖ) చైర్మన్‌గా నియమిస్తూ తెలంగాణ ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దారబోయిన దీప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహక రించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి ఆలెం అప్పయ్య



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

ఆకస్మిక తనిఖీలో భాగంగా శనివారం జిల్లా వైద్యాధికారి చల్వాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా మొదటగా హాజరు పట్టికను పరిశీలించి ఫార్మసిస్ట్, ఎల్టిల సిగ్నేచర్ లేకపోవడంతో మెడికల్ ఆఫీసర్‌ని అడగగా ఫార్మాసిస్ట్ శనివారం టీకాల సరఫరా కొరకు ఏటూర్ నాగారం ఆస్పత్రిలో గల ఐఎల్ఆర్ సెంటర్‌లో ఉన్నారు అని సమాధానం ఇచ్చారు. అలాగే ఎల్టి గురించి అడగగా సెలవుల్లో ఉన్నారని సమధానం ఇచ్చారు. అలాగే ఆయుర్వేదిక్ డాకక్టర్, ఫార్మసిస్టులు గైరాజర్ ఉన్నందున వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. తర్వాత వేసవికాలం అయినందున ఒకవైపు జిల్లా వ్యాప్తంగా ఆశాల ద్వారా 100 రోజుల పని స్థలాల్లో లబ్ధిదారులకు ఓఆర్ఎస్ పంచి పెడుతున్నందున ఎన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్ ఉన్నాయని అడగగా ఏడు వేలు ఉనానయని గ్రహించడం జరిగింది. అలాగే కకుక్క కాటుకు సంబంధించిన మందు వైల్స్, పాము కాటుకు సంబంధించిన 35 వైల్స్ ఉన్నాయని తెలుసుకోవడం జరిగింది. తర్వాత మెడికల్ ఆఫీసర్ మెటార్ పైపు పగలడం వలన నీరు ట్యాంక్‌లోకి వెళ్లడం లేదని చెప్పగా పరిశీలించి ఆ సమస్యను మీరే సరి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ముఖ్యంగా మెడికల్ ఆఫీసర్స్‌కి, సిబ్బందికి వేసవి వడదెబ్బకు సంబంధించి పలు సూచనలు ఇచ్చి వాటినే ఆశాల ద్వారా, ఏఎన్ఎంల ద్వారా మరింత అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగింది. జిల్లా వైద్యాధికారితో పాటు మెడికల్ డాక్టర్ సుమలత, స్టాఫ్ నర్స్‌లు ఉన్నారు.

# వేసవిలో వ్యక్తిగత జాగ్రత్తలు పాటించండి

## ఎండతీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ జి.మోహన్‌రావు

**పోచమ్మ మైదాన్, మే 04 ప్రభాతవార్త**

గత వేసవి కాలంలో కంటే ప్రస్తుతం ఎండ తీవ్రతతో పాటు ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదువుతున్నాయి. ఈ క్రమంలో ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురి కాకుండా వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని డాక్టర్ జి.మోహన్‌రావు బిఏఎంఎస్ కెయు ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లాలతో పాటు వరంగల్ నగరంలో కూడా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం, వడగాలులు వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బక గురైనపుడు శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పె రగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటిశాతం తగ్గడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షింగా లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్లే లక్షణాలతో పాటు ఇతర లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి చేర్చాలని, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన క్లాత్‌తో తుడవాలని, ఎండదెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, చల్లని కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గ్లూకోజ్, ఓఆర్ఎస్ వంటి ద్రావణాలను తప్పకుండా తాగించాలన్నారు. తదుపరి చికిత్స కోసం సత్వరమే 108 అత్యవసర సేవలకు సంప్రదించాలన్నారు. ప్రథమ చికిత్స చేసిన తర్వాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నపుడు బయట తిరగడం, ఆడడం చేయరాదని, తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని, ఒకవేళ ఎండలోకి వెళ్లితే గొడుగు, టోపి, తెల్లని రూమాలు తప్పక ధరించాలని, తెల్లని నూలువస్త్రాలు ధరించాలని, నీరు, ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మత్తు పానీయాలు తీసుకో రాదన్నారు. గర్భిణులు, పిల్లలు, వృద్ధులు ఇతర అనారోగ్యంతో బాధపడే వారు వేసవిలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే బయట పనికి వెళ్లేవారు ఉదయం, సాయంత్రం వేళల్లో పని చేసుకుని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకో వాలన్నారు. ఈ జాగ్రత్తలు పాటిస్తూ వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అధకారులు, సిబ్బంది ఎన్నికల విధులు, ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనే వారు తప్పనిసరిగా వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.



# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి



జవాబుదారీతనంతో పనిచేయాలని భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ సీతారాంలతో కలిసి భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ లోక్‌సభ ఎన్నికల విధుల నిర్వహణ పనితీరుపై ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ రోజువారీగా నివేదికలను నిర్దేశించిన సమయంలోనే అంద చేయాలన్నారు. మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిని నియంత్రించేందుకు చెక్‌పోస్టులపై గట్టినిఘా పెంచాలన్నారు. ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్ టీంలు పకడ్బందీగా పనిచేయాలని సూచించారు. సి-విజిల్ యాప్ వినియోగింపై ప్రజల్లో అవగాహన కల్పించా లన్నారు. అదేవిధంగా సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా చెక్‌చేయాలని, లైసెన్స్ లేని బెల్టుషాపులను అధికసంఖ్యలో గుర్తించి సీజ్ చేయాలన్నారు. ఎన్నికల ప్రచార సమావేశాలను పూర్తిస్థాయిలో వీడియో కవరేజీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు 1950కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతీ ఒక్క ఫోన్‌కాల్‌కు వెంటనే స్పందించాలని, ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. బ్యాంకుల ఖాతాల లావాదేవీలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఎన్జీవోలకు సంబంధించి ఖాతాల లావాదేవీల వివరాలపై తక్షణం నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమీకృత కంట్రోల్ రూంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి భువనగిరి-14 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సయాన్ దేబర్మ పరిశీలించారు. ఈసందర్భంగా సీ-విజిల్ కు సంబంధించి ఫిర్యాలు వివరాలను సంబంధిత టీమ్‌ను అడిగి తెలుసుకున్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఎన్నికల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్‌ల పనితీరును పర్యవేక్షించారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీం పని విధానాన్ని సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి తగు సూచనలు చేశారు. 1950కాల్‌సెంటర్‌ను సందర్శించి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈమేరకు పోలింగ్ ఈనెల 13కు చివరి 72గంటలు ఎంతో ముఖ్యమని, సమీక్షా సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఎలక్టోరల్ రోల్ నోడల్ అధికారి, డీఆర్‌డీవో మొగులప్ప, ఎక్స్పెండీచర్ నోడల్ అధికారి, వై.రాజేందర్‌రెడ్డి, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి కుమారస్వామి, స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, ఇతర సంబంధిత నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# వాహనాలు నడిపే మైనర్లపై కఠిన చర్యలు

## వరంగల్ ట్రాఫిక్ సిఐ కే.శ్రీధర్

**పోచమ్మ మైదాన్, మే 04 ప్రభాతవార్త**



మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిసినా కొంతమంది తల్లిదండ్రులు బాధ్యతారహితంగా మైనర్‌లైన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఇటీవల ట్రాఫిక్ పోలీసులు వరంగల్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని 18 మంది మైనర్లు ఆయా ప్రాంతాల్లో డ్రైవ్ చేస్తుండగా గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి జువైనెల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా వారికి ఒక్కరోజు బాలల అబ్జర్వేషన్ హోంకి పంపడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ కే.శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా ఎన్నోమార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని కొందరిలో మార్పు రాకపోవడం బాధాకరమని, ఇకపై వాహనాలు నడిపే మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి ఛార్జిషీటు ఫైల్‌తో కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# సంఘాలలో లేని వారిని గుర్తించి మహిళా సంఘాల్లో చేర్చాలి

## సెర్ఫ్ రాష్ట్ర ఐబి డైరెక్టర్ నవీన్

## స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్ రావు

**వెంకటాపూర్, మే 4, ప్రభాతవార్త :**



వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో సెర్ఫ్ ఐబి మరియు ఇతర కార్యక్రమా లపై సెర్ఫ్ రాష్ట్ర ఐబి డైరెక్టర్ నవీన్, స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్ రావు శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామప్ప గ్రామంలో గాయత్రి మరియు జనయిత్రి గ్రామ సమాఖ్యల యొక్క ఐబి, సెర్ఫ్ కార్యక్రమాలన్నింటినీ, లోను పొందిన లబ్దిదారులను కలుసుకొని చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేద, నిరుపేదల కుటుంబాలు సంఘాలలో లేని వారిని గుర్తించి సంఘాల్లో చేర్చాలని గ్రామ సమాఖ్య స్థాయిలో అమలయ్యేలా చూడాలని ఎన్ఆర్ఎల్ఎం మరియు లోకోస్ యాప్ యొక్క పని తీరును అతి త్వరగా పూర్తి చేయాలని గ్రామ స్థాయి లోను తసుకున్న లబ్దిదారులను గ్రామ సమాఖ్య స్థాయిలో పనిచేస్తున్న వీవోఏ లను సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్, అడిషనల్ డిఆర్డీవో బాలస్వామి, డిపిఎంలు వేణు గోపాల్ రెడ్డి, గోవింద్ చౌహాన్, ఏపిఎం రవి, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, విఓ అధ్యక్షురాలు శిరీష, సీసీ సమ్మక్క, విఓఏ రుద్రమ దేవి తదితరులు పాల్గొడం జరిగింది.

# యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

**ఇనుగుర్తి, మే 4, ప్రభాతవార్త**

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన విద్యార్థులు మార్గం అంజలి 9.8,బి మల్లేష్ 9.2,వి మహిష 9.0 జిపిఏ సాధించడంతో యాదవ్ యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించినట్లు యూత్ అధ్యక్షులు బొళ్ళ అనీల్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి కదిరే జగన్,పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న,మార్గం మల్లయ్య,కారుపోతుల ఉమేష్,యాకాంబ్రం,జె యాకన్న,కృపాకర్,నామాల మహేష్,లింగయ్య,ఎస్ యాకన్న,ఏకాంబ్రం,రాజు,నరేష్ పాల్గొన్నారు.

# వైష్ణవి హైస్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అభిగౌడ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అనుమతులు లేని పాఠశాల పేరుచెప్పి ప్రజలను, విద్యార్థులను, అధికారులను మోసం చేస్తున్న వైష్ణవి హైస్కూల్ యాజమాన్యం, పాఠశాల టీచర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అభిగౌడ్ డిమాండ్‌చేశారు. జనగామలోని ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కార్తిక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ మాట్లాడుతూ జనగామలోని వైష్ణవిస్కూల్ 2018లో ఎటువంటి అనుమతులు లేకుండా పాత బిల్డింగ్ నుంచి కొత్తబిల్డింగ్‌కు మార్చి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ షిఫ్టింగ్ అనుమతి, ఫైర్‌సేఫ్టీ లేకుండా శ్రీచైతన్య అనే కార్పోరేట్ విద్యాసంస్థ పేరుతో అప్పటి నుంచి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కానీ అప్పటికి ఆ పాఠశాలకు వైష్ణవి హైస్కూల్ మీద అనుమతి ఉందని, ఎన్ఎస్‌యుఐ తరుపున రెండేళ్లు పోరాడి వారు చేసిన తప్పులను అధికారులకు సాక్ష్యంగా ఇచ్చినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో దేవసేన ను కలిసి తెలిపినట్లు వివరించారు.



దీంతో ఆర్‌జేడీ ఆదేశాల మేరకు వైష్ణవి పాఠశాలను మే, 2023న సీజ్ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్‌ను కూడా ఫోర్జరీ చేయగా దానిపై కూడా పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ అయ్యిందన్నారు. ఇంత జరిగినా పాఠశాల యాజమాన్యం అధికారుల అండదండలతో దొడ్డిదారిన సీజ్‌చేసిన పాఠశాల బిల్డింగ్‌కే సీజ్‌చేసిన అధికారులు అనుమతి ఇచ్చారని, అలాగే మరోసారి శ్రీచైతన్య పేరు వాడకూడదని డీఈఓ పలుమార్లు హెచ్చరించినా అదేపద్ధతిలో నడుస్తు మళ్లీ ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఈవిషయం గమనించి వారు చెప్పే మోసపూరితమైన మాటలతో శ్రీచైతన్య స్కూల్ ఉందని చెబుతూ మోసం చేస్తున్నారని, వారి మాటలను నమ్మకుండా మనదగ్గర లేని పాఠశాల పేరు మీద ఫీజులు తీసుకుంటూ పెద్దమోసానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవరూ కూడా ఆ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవద్దని ఈసందర్భంగా కోరారు. ఈవిషయమై డీఈఓకు తెలియచేయగా శ్రీచైతన్యకు ఎటువంటి అనుమతులు లేవని, అందులో అడ్మీషన్స్ తీసుకోవద్దని వారిపై తగిన చర్యలు తీసుకుంటామాని తెలిపారన్నారు. కాగా, ప్రతీ గ్రామంలో ఉన్న ఎన్ఎస్‌యుఐ నాయకులకు సామాజిక బాధ్యత ఉన్న ప్రతీ ఒక్కరు వైష్ణవి హైస్కూల్ పేరుమీద ఉన్న పాంప్లెంట్స్ పంచుతూ శ్రీచైతన్య పేరు చెప్పి తిరిగే వారిని అడ్డుకొని ప్రశ్నించి అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో లింగాలఘణపురం మండల అధ్యక్షులు ధీరజ్, టౌన్ కమిటీ మెంబర్స్ మల్లికార్జున్, అభిషేక్, జనగామ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*



వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను అరెస్టుచేసి రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల మేరకు జనగామ పట్టణానికి చెందిన సులేగాం రాఘవేంద్ర (35) అనే వ్యక్తి గతంలో మోటారుసైకిల్ దొంగతనాలకు పాల్పడగా జనగామ పోలీసులు అతడిని అరెస్టు చేసి జైలు పంపించారని తెలిపారు. అతడు జైలు నుంచి విడుదల అయ్యాక కారు డ్రైవింగ్ చేస్తున్నాడని, కారు డ్రైవింగ్ చేయడం వలన వచ్చే డబ్బులు అతని కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో తిరిగి దొంగతనాలు చేద్దామని నిర్ణయించుకుని జనగామ పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో ఒక ఇంటికి తాళం వేసి ఉండగా ఆ ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోని 32ఇంచుల టీసీఎల్ స్మార్ట్ టీవీని దొంగిలించినట్లు తెలిపారు. శనివారం సులేగాం రాఘవేంద్రను జనగామ ఎస్ఐ ఎం.భరత్ అరెస్టుచేసి రిమాండ్ చేయడం జరిగిందన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*



శాంతిభద్రతల నడుమ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించు కోవాలని జనగామ డీసీపీ పీ.సీతారాం అన్నారు. శనివారం వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో జనగామ ఏసీపీ అంకిత్‌కుమార్ సమక్షంలో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నిర్వహించుకోవాలని జనగామ పట్టణంలోని పలు వీధులలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ అంకిత్‌కుమార్ మాట్లాడుతూ ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ నిర్వహించుకుని బాధ్యతగల ప్రజలుగా మెలగాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ నిబంధనలను పాటించాలని అన్నారు. ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. ఓటుహక్కుపై ప్రజల్లో అవగాహన చైతన్యం తీసుకవచ్చేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుకునేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఫ్లాగ్‌మార్చ్‌లో జనగామ, నర్మెట సీఐ లు ఎల్.రఘుపతి, ఎస్ఐలు సృజన్, భరత్, కేంద్రబలగాలతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోహిత్ వేముల కేసుపై పునర్విచారణ చేసి న్యాయం జరిగేలా చూడాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 4 ప్రభాతవార్త :*

గత ఏడేళ్లక్రితం హెచ్‌సీయూలో పీహెచ్‌డీ స్కాలర్ విద్యార్థి అయిన రోహిత్ వేముల వీసీ అప్పారావు ఇబ్బందులను తాళలేక ఆత్మహత్య చేసుకున్న కేసు విచారణ ఏడుసంవత్సరాల తరువాత కోర్టులో విచారణ సందర్భంగా రోహిత్ వేముల ఎస్సీ కాదని పోలీసులు సమర్పించిన నివేదికను తప్పుడు నివేదికగా భావిస్తూ కేసును పునర్విచారణ చేయాలని పీడీఎస్‌యు కేయూ కార్యవర్గం డిమాండ్ చేసింది. శనివారం కార్యక్రమంలో కేయూ అధ్యక్షులు ఉడుత గణేష్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ హెచ్‌సీయులో రోహిత్ వేముల ఆత్మహత్య దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం సృష్టించింది. వెలివాడ పేరుతో విద్యార్థి, ప్రజాసంఘాలు పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు. అనంతరం



వేసిన కమిటీలు అన్ని రోహిత్ వేముల ఎస్సీ అని తేల్చి చెప్పాయి. కానీ ఏడుసంవత్సరాల తరువాత జరిగే విచారణలో రోహిత్ వేముల ఎస్సీ కాదని పోలీసులు ఇచ్చిన నివేదిక ఆధారంగా కోర్టు కేసు కొట్టివేయడం అనేది బాధాకరమైన విషయం అన్నారు. రోహిత్ వేముల కేసులో దోషులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసీ అప్పారావు బీజేపీ, ఏబీవీపీ నాయకులను కాపాడే ప్రయత్నం చేయకుండా రోహిత్ వేముల కేసు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కేసు పునర్విచారణ చేసి న్యాయం జరిగేలా చూడాలని పీడీఎస్‌యు ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్**

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*




ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం భువనగిరి–14 పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి స్వీప్ కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు కల్పిస్తున్న సదుపాయాల గురించి జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల ఏర్పాటు, ప్రత్యేక క్యూపద్ధతి, వారిని ఇంటినుంచి పోలింగ్ కేంద్రానికి తీసుకవచ్చేందుకు ఆటో సదుపాయం, పోలింగ్ కేంద్రానికి వచ్చిన తరువాత నడవలేని వారికొరకు వీల్‌చైర్ సదుపాయం తదితర అన్ని సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు. అదేవిధంగా సైన్ లాంగ్వేజ్ ఇన్స్ట్రక్టర్ వినోద్ చేత అంగన్‌వాడీ టీచర్లకు సైన్ లాంగ్వేజ్‌పై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడబ్ల్యుడీ, వయోవృద్ధుల నోడల్ అధికారి సరిత, డీడబ్ల్యుఓ జయంతి, సీడీపీవోలు వయోవృద్ధుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వికలాంగుల అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్‌జెండర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.



## డీఐఈవో ఆంజనేయ రాజుకు సన్మానం

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ సంఘం తరుపున డీఐఈవో కె.ఆంజనేయ రాజును ఘనంగా సన్మానించారు. ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడిన తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఇంటర్‌ఫలితాలపై శనివారం డీఐఈవో కె.ఆంజనేయరాజు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇంటర్ ఫలితాలపై విశ్లేషణ నిర్వహిచారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జనగామ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజుల, జనగామ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రామస్వామి, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజిరెడ్డి, నర్మెట ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఇంటర్మీడియట్ ఫలితాలపై విశ్లేషణ నిర్వహించారు. అనంతరం జనగామ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ సంఘం తరుపున డీఐఈఓ కె.ఆంజనేయ రాజును ఘనంగా సన్మానించారు.

## ప్రమాదవశాత్తు రైలు కిందపడి యువకుడు మృతి

నెక్కొండ, మే 4, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు రైలు క్రింద పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఏలుగూరు నెక్కొండ రైల్వే స్టేషన్స్ మధ్య వాగ్యానాయక్‌తండ సమీపన శనివారం చోటు చేసుకుంది. 399/24న-26 రైలులో ప్రయాణం చేసుచున్న వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడటంతో అవయవాలు శరీరభాగాలు చిద్రమౌ అక్కడిక్కడే మృతిచెందినట్లు అతని ఎత్తు 5.6 ఎత్తు, ఎరుపురంగు, నల్లని గడ్డం మీసాలు కలిగిన వ్యక్తి బ్రౌన్ కలర్ లోయర్ పాయింట్,ఫుల్ టీషర్ట్, ఫుల్ డ్రాయిర్స్ ధరించి ఉన్నాడు. మృతుడిని వరంగల్ ఎంజిఎం మార్చురిలో భద్రపరిచినట్లు సమాచారం తెలిసిన వారు, మృతుడి బందువులు, సమీపికులు 9959425483 నెంబర్‌ను సంప్రదిచాలని తెలిపారు.

## పోలింగ్ స్టేషన్‌లో మౌళిక వసతులు కల్పించాలి

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త



పోలింగ్ స్టేషన్‌లో మౌళిక వసతులు కల్పించాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండల పరిషత్‌కార్యాలయంలో వనివారం పంచాయతీ కార్యదర్శులతో మౌళిక వసతులపై సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు జరుగు సందర్భంగా గ్రామాల్లో పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్, వాటర్ మూత్రశాలలు, ర్యాంపులు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, వైనాల రాజు, దిలీప్, రమేష్, సంతోష్, వినోద్‌కుమార్, శశిధర్, సతీష్, రజిని, స్రవంతి, వాణి, కావ్య, స్పందన, దేవేందర్, ఆనందకుమార్, అశోక్, సరిత, ఎండి.రజియా తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా సామాగ్రి పట్టివేత

నెక్కొండ, మే 4, ప్రభాతవార్త



మండలంలోని నెక్కొండ రైల్వే స్టేషన్ నుంచి రెండు టూ విలర్ల మీద ఒక క్వింటా 60 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పట్టికను రెండు బండ్లపై తీసుకెళ్తుండగా ముగ్గరు వ్యక్తులను పట్టుకున్నట్లు నెక్కొండ ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. ఈ ఘటనకు యత్నించిన గుగులోతు సునీత, శ్రీకాంత్, బానోతు విజయలపై కేసు నమోదు చేసి గుడుంబా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ తనిఖీలో సిబ్బంది యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :

మణుగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరాక్రాంతి భవనం నందు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేసినట్లు శనివారం పినపాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ తెలిపారు. పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఓటర్ ఫెసెలిటేషన్ సెంటర్(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## వడదెబ్బకు ఇద్దరు వ్యక్తులు మృతి

చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త



వడదెబ్బకు గురై ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శని వారం చోటుచేసుకుంది. కొన్ని రోజులుగా ఎండ తీవ్రత పెరిగి వడద్బెకు గురై గ్రామానికి చెందిన యువకుడు ఆకుల భాస్కర్(25), హరియానాయక్‌తండాకి చెందిన వృద్దుడు బాధవత్ నర్సింహా(100) మృత్యువాత పడ్డారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భక్య గోపాల్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్‌లు పరామర్శించారు. చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బాదవత్ నర్సింహా వడదెబ్బకు గురై నిన్న సాయంత్రం మరణించగా విషయాన్ని తెలుసుకున్న గోపాల్‌నాయక్ వారి స్వగృహానికి వెళ్లి మృతుని ప్రార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.అలాగే భార్కర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ బాణోతు వీరన్ననాయక్ పెద్దమ్మల రాజేందర్, బాదావత్ చందర్, గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక రామక్క, ఒంటరి రాజు, కరెడ్ల రవి, కరెడ్ల శివ, అశోక్, బాదావత్ సురేష్, పడిదం రాకేష్, దేవా, మూడు వీరు, ఈర్ల వీరన్న, రాజు, రమేష్, భద్రయ్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :



తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ మణుగూరు బ్రాంచి నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా రావులపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, కార్యదర్శిగా పొడుతూరి లక్ష్మీనారాయణ, సహాయకార్యదర్శిగా పి.నర్సింహారావు, కోశాధికారిగా యాకయ్యతో పాటు మరో 16మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రనాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఎం.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో ఫీవర్ సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :



మణుగూరు మండలంలోని మారుమూల అడవుల్లో గల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో శనివారం ఫీవర్ సర్వే నిర్వహించారు. ప్రతిసంవత్సరం మే నెలలో మలేరియా హైరిస్క్ గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఏఎంవో వెంకటేశ్వర్లు తెలిపారు. అందులో భాగంగానే మండలంలోని ఏడు ఆదివాసీ గిరిజన గ్రామాలను గుర్తించి తొలిరోజు మూడు గ్రామాలు బుడుగుల, ఖమ్మంతోగు, బుగ్గల్లో రక్తనమూనాలు సేకరించడం జరిగిందని, హెల్త్‌క్యాంప్ నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఎస్‌యూవో లింగ్యానాయక్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మృతురాలి దేహానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ 20వ డివిజన్‌కు చెందిన గోపు లక్ష్మీ అనారోగ్యంతో శుక్రవారం మరణించారు.విషయం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు పార్ధీవ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కీ.శే.గోపు లక్ష్మీ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, కుమార్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## వడదెబ్బతో రైతు మృతి

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



వడదెబ్బతో రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇప్పల్ తండాలో శనివారం చోటుచేసుకుంది.ఇప్పల్ తండాకు చెందిన అజ్మీర మంగ్యా నాయక్ గత నాలుగు,ఐదు రోజులుగా వ్యవసాయ కూలీ పనులకు వెళ్లాడు.ఎండ తీవ్రతతో అస్వస్థతకు గురైన మంగ్యను కుటుంబ సభ్యులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## దుగ్గొండిలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త



రాభోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు సహకరించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు.మండల కేంద్రంలో శనివారం పోలీసులు ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పోలీసులుసహకరించాలన్నారు. దుగ్గొండి సిఐ రాజగోపాల్, టౌన్ సిఐ రమణమూర్తి, నెక్కొండ సిఐ చంద్రమోహన్, ఎస్ఐలు పరమేష్, రమారావు, అరుణ్‌కుమార్,రఘుపతి, పోలీసులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకోవడం కోసం పట్టణంలో ఎన్నికల అధికారి ఆర్డీవో ఆధ్వర్యంలో సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌ను శనివారం స్థానిక ఆర్డీవో కృష్ణవేణి, డివిజన్‌లోని పలువురు తహసీల్దార్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# యువత ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలి

భూపాలపల్లి, ఎప్రిల్04, ప్రభాతవార్త

యువత జాతీయ సమగ్రత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేముల శ్రీకాంత్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటు పడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పోరాడాలని ఏఐవైఎఫ్ పోరాటాల్లో అగ్రభాగాన నిలుస్తుందన్నారు. నేటి పాలకులు స్వార్ధ రాజకీయాల కోసం యువతను చెడు మార్గంలో పయనించేలా చేస్తున్నాయని, సమాజ బాధ్యతను నేర్పకుండా సమాజ అభివృద్ధి సాధించలేమన్నారు. ఈ తరుణంలో ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా పౌరులందరికి సమాన విద్య, వైద్యం అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే నినాదంతో




ఉద్యమిస్తున్నామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మతోన్మాదం హెచ్చుమీరిందని, ఈ విధానాలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కాషాయ భావజాల విధానాలను పోకడలను ప్రజలపై రుద్దడానికి తీవ్ర దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ చర్యలను శాస్త్రీయ దృక్పదం కలిగిన భారత పౌరులు తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్, నాయకులు క్యాతరాజు సతీష్, నేరేళ్ల జోసఫ్, తిరుపతి, భగత్, మహేందర్, రమేష్‌చారి, కౌశిక్, గడ్డం స్వరూప, సుమలత, వసంత, రక్షిత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# ముంచేసిన వాన...

- అకాల వర్షం... అపార నష్టం...
- కూలిపోయిన రేకుల ఇళ్లు.. లబోదిబో మన్న బాధితులు
- గూడు లేక రోడ్డున పడ్డ వైనం
- పంటలను కాపాడుకునేందుకు పరుగులు తీసిన రైతన్నలు
- అంధకారంలో మారుమూల గ్రామాలు





కొత్తగూడెం, మే 4 – ప్రభాతవార్త:




అకాల వర్షం .. అపార నష్టాన్ని తెచ్చి పెట్టింది. అసలు ఏం జరుగుతుందో... ఏమో అని తెలుసుకొని తేరుకునే లోపే జరగాల్సిన నష్టం అంతా జరిగిపోయింది... ఉదయం నుంచి ఒకటే ఉబ్బరీత.. ఉక్కపోత, ఎండ తీవ్రతతో జనం అల్లాడుతుంటే... మద్యాహ్నం 3 గంటల నుంచి కొంచెం చల్లబడింది... హమ్మయ్య ఇక సేద తీరొచ్చు అనుకునే లోపే ఈదురు గాలులు మొదలయ్యాయి. బలమైన గాలులు వీచడంతో చెట్లకొమ్మలు, భారీ వృక్షాలు నేలకొరిగాయి. చెట్లన్నీ రోడ్డుకు అడ్డగా, విద్యుత్ స్తంభాలపై పడిపోవడంతో విద్యుత్ సరఫరా లేక మారు మూల గ్రామాలన్నీ అంధకారంలో రాత్రంతా గడపాల్సి వచ్చింది. విద్యుత్ అధికారులు సైతం వెంటనే రంగంలోకిదిగారు కానీ పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో వారు విద్యుత్ సరఫరాను పునరుద్దరిం చలేకపోయారు.

జిల్లాకేంద్రమైన కొత్తగూడెంతో పాటు పరిసర ప్రాంతాలు, మండలాల్లో శనివారం సాయంత్రం కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలులు, ఆ తర్వాత వడగండ్ల వాన రాకవడంతో రేకుల షెడ్లు అన్ని లేచిపోయాయి. గాలి వేగానికి ఇంటిపైకప్పు రేకులు లేచిపోవడంతో ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు. అసలు ఏం జరుగుతుందో ఏమో కూడా తెలియని అమోయమంలో పడ్డారు. తర్వాత తేరుకొని చూసి బోరున విలపించారు. పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, చంద్రుగొండ తదితర మండలాల్లో గాలీవాన బీభత్సం సృష్టించింది. నిరుపేదలు ఆశ్రయం కోసం ఏదో రేకులతో ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్లు కూలిపోవడంతో వారంతా రోడ్డున పడ్డారు. కట్టుకున్న బట్టలే మిగిలాయి.. అంతా గృహోకపకరణాలు వర్షాని తడిసి, కొన్ని గాలిదుమారానికి పగిలిపోయాయి. ప్రభుత్వ సాయం కోసం బాధితులు ఎదురుచూస్తున్నారు.

**– గూడు లేక రోడ్డున పడ్డ వైనం**

జిల్లాలోని పలు మండలాల్లో, పంచాయతీల్లో గాలిదుమారం, భారీ వర్షం బీభత్సం సృష్టించింది. సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ లక్ష్మీపురంతండా గ్రామంలో గాలిదుమారానికి బానోత్ శారద అనే మహిళ రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గోడలుగా ఏర్పాటు చేసుకున్న రేకులు మాత్రమే మిగిలాయి. పైకప్పు రేకులు మొత్తం గాలికి లేచిపోయి పగిలిపోయాయి. ఇంట్లో ఉన్న టీవీ, ఇతర గృహోపకరణాలు, ఆహార ధాన్యాలు అన్ని తడిసిపోయాయి. దీంతో సదరు మహిళ బోరున విలపించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్ ఫోన్ ద్వారా బాధితురాలిని పరామర్శించారు. పునరావాసం కల్పించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఇల్లు కూలిపోయింది. రేకులు పగిలిపోవడంతో పాటు గోడ పూర్తిగా కూలిపోయింది. చంద్రుగొండ మండలంలోని అయ్యన్నపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో పిడమర్తి ఇస్సాకుకు చెందిన రేకుల ఇల్లు కూలిపోయింది. రైతుల పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. మామిడి కాయలన్నీ నేలరాలాయి. కల్లాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# ఓపెన్‌కాస్టు షిఫ్ట్ సమయాలను మార్చాలి

భూపాలపల్లి, ఎప్రిల్04, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియా ఓపెన్‌కాస్టు గనులలో పెరుగుతున్న ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని కార్మికుల పని సమయాలను మార్చాలని ఏఐటియుసి ఆద్వర్యంలో కేటికే ఓసీపీ 02లో శనివారం వినతి పత్రం అందజేశారు. విపరీతమైన ఉష్ణోగ్రతల ప్రభావం కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నందున ఇప్పటికే ఉద్యోగులు వడగాలుల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని సమయాలను మార్చాలని కోరుతూ శనివారం ఏఐటియుసి నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నాయకులు తోట రాంచందర్, ఎండి కరీముల్లా, అల్లి చేరాలు, సమకృష్ణ, సారయ్య, పర్వతాలు, నారాయణ, విజేందర్, కృష్ణా రెడ్డి, మహేందర్, రాజబాబు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ కు ఇంటి వద్ద ఓటేసిన వయోవృద్దులు

**-85 సంవత్సరాల వయసు నిండిన వారికి సదరన్ సర్టిఫికెట్ కలిగిన వికలాంగులకు అవకాశం కల్పించిన అధికారులు**

మల్హర్‌రావు, మే 4, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల మరియ ఇతర గ్రామాలలోని 85 సంవత్సరాలు నిండిన లేదా సదరన్ సర్టిఫికెట్ కలిగిన వికలాంగులకు లోక్ సభ ఎన్నికలలో భాగంగా శనివారం మండలంలోని ఏడుగురు వ్యక్తులు ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ కదలలేని పరిస్థితుల్లో ఉన్న ఓటర్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హోమ్ ఓటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఓటరు తమ విలువైన ఓటును ఏ కారణం చేత కోల్పోకూడదనే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్త్ టీం లీడర్ రవీందర్ రెడ్డి, మండల రౌండ్ ఆఫీసర్ రాజశేఖర్ మరియు బిఎల్ఓ లు స్వరూప, కుమారస్వామి, అన్నపూర్ణ మరియు అజమతు అలీ పాల్గొన్నారు.

# రాయపర్తి బస్టాండ్‌ను పరిశీలించిన డిఎం తొర్రూర్ డిపో మేనేజర్

రాయపర్తి, మే 4, ప్రభాతవార్త:



రాయపర్తి బస్టాండ్‌ను పరిశిలించిన డిఎం తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి మాట్లా డుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రంజాన్‌లో చల్లటి వాటర్ అలాగే చుట్టుపక్కల ఎలాంటి ప్రైవేట్ వాహనాలు నిలపకుండా, బస్టాండ్లో అన్ని బస్సులు ఆగే విధంగా లైటింగ్ బోర్డ్స్ ఏర్పాటు చేస్తామని అలాగే కంట్రోలర్ మీకు అందుబాటులో ఉంటారని ప్రయాణికులకు తెలియజేశారు. డిపో మేనేజర్‌తో ఎస్‌టిఐ, జి.రజిత టిఐ, కేవి రెడ్డి, రాయపర్తి కంట్రోలర్ ఎస్‌టి బ్రహ్మం పాల్గొన్నారు.

# మెలకువలతో అధిక లాభాలు

**ఉద్యానవనశాఖ అధికారి అనితశ్రీ**

మరిపెడ,మే4,(ప్రభాతవార్త)

ఆయిల్‌ఫామ్ సాగుచేస్తున్న రైతులు మెలకువలు తెలుసుకొని ఆధునిక పరికరాలతో సేద్యం చేస్తే అధిక లాభాలు ఆర్జించవచ్చని డోర్నకల్ నియోజకవర్గ ఉద్యానవనశాఖ అధికారి అనితశ్రీ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆయిల్‌ఫామ్ తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ వేర్లు భూమికి సమాంతరంగా పెరిగే వేరు వ్యవస్థ అని వేరు రెండు అడుగుల లోతు మాత్రమే ఉంటుందన్నారు. ప్రస్తుత వేసవిలో నీరును దఫదఫాలుగా అందించాలని తోటలో భూమిని దున్నవద్దన్నారు. మొక్కల చుట్టూ జనుము విత్తుకొని వేడి గాలుల నుండి మొక్కలను కాపాడుకోవచ్చన్నారు. జనుము పూత వచ్చిన తర్వాత ముక్కలుముక్కలుగా కోసి చెట్టు చుట్టూ వేసుకోవాలన్నారు. మొక్కల పాదులలో తేమ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయిల్‌ఫామ్ ఉప ఉత్పత్తులైన గెలల పీచు, ఖాళీ గెలలను ముల్చింగ్‌గా వాడాలని తద్వారా సేంద్రియ పదార్థం భూమిలో లభిస్తుందన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలో నీటి కుంటలు, నీరు నిల్వ ఉండే నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆమె వెంట రైతులు తదితరులు ఉన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## చిన్నారుల సేవా దృక్పథం

**-ట్రాఫిక్ పోలీసులకు చల్లని పానియాలు అందజేత**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే4,(ప్రభాతవార్త)



ప్రజల రక్షణ కోసం మండుటెండలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు నలుగురు చిన్నారులు చల్లని పానియాలు అందజేసి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే జిల్లాకేంద్రానికి చెందిన చిన్నారులు వీరంటి భవజ్ఞ, వీరంటి రిషి, జిన్నారెడ్డి ప్రశంస, జిన్నారెడ్డి అద్వైతలు తమ తల్లిదండ్రులు ఖర్చుల కోసం ఇచ్చిన డబ్బులను కిడ్డీబ్యాంకులో దాచుకొని శనివారం ఆ డబ్బులతో ఎర్రని ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు వాటర్‌బాటిల్స్, ఓఆర్ఎస్, మజ్జిక ప్యాకెట్లు అందజేశారు. దీంతో స్థానిక ప్రజలు చిన్నారులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.

## చలివేంద్రం ఏర్పాటు

మహబూబాబాద్,మే4,(ప్రభాతవార్త)




మానుకోట పట్టణ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం డిపో మేనేజర్‌తో కలసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు మండుతుండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులు, ఆర్టీసి సిబ్బంది చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, పోలీస్, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు

కురవి,మే4,(ప్రభాతవార్త)




మండలకేంద్రంలో శనివారం విద్యుత్ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఈ విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ఎప్పటికప్పుడు విద్యుత్‌తో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని వృదాచేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. మండల విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రాంచ్ మేనేజర్‌కు ఘనసన్మానం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :



భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్‌కు లియాఫి 2924/2000 ఆధ్వర్యంలో శనివారం ఘనసన్మానం చేశారు. భద్రాచలం బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసి హైదరాబాద్ మేనేజర్స్ సేల్స్‌గా వెళుతున్న సందర్భంలో సన్మానం చేశారు. భద్రాచలం ఎల్ఐసీ యూనియన్ అధ్యక్షుడు వేముల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. బ్రాంచ్ మేనేజర్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎల్ఐసీ సంఘం ప్రెసిడెంట్ వేముల వెంకటేశ్వరరావు, సెక్రటరి పులిగల రమేష్, ట్రెజరర్ తుంగల రవి, సీనియర్ గౌరవ ఏజెంట్ వెంకటాచారి, గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణ, బాగా రమేష్, వీరభద్రరావు, సింగ్ శంకరయ్య, ఎల్ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పొదెంపై పూల వర్షం...!

**-గిరిజన సంప్రదాయ అపూర్వ స్వాగతం**

**-చర్ల మండలంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య**

చర్ల (ప్రభాతవార్త):



తమ అభిమాన నేత పొదెంపై గ్రామస్తులు పూల వర్షం కురిపించారు. డప్పు వాయిద్యాలు, గిరిజన సంప్రదాయ నృత్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులు ఇచ్చారు. గ్రామంలో అడుగుపెట్టిన తమ ప్రియతమ నేతకు తమ ప్రేమను గుమ్మరించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చర్ల మండలం సీ.కొత్తూరు గ్రామంలో క్రికెట్ ఓటీలను భద్రాచలం మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య శనివారం ప్రారంభించారు. గ్రామంలో అడుగుపెట్టిన వీరయ్యకు గ్రామస్తులు అడుగడుగునా నీరాజనం పలికారు. రహదారుల పొడవునా పూల వర్షం ఆయనపై కురిపించారు. డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికి మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. ఈ సన్నివేశం పలువురిని ఆకట్టుకుంది. ఎన్నికల అనంతరం తొలిసారి తమ గ్రామంలో అడుగుపెట్టిన వీరయ్యపై పలువురు వీరాభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా జరిగిన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ వేడుకల్లో పొదెం వీరయ్య మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి క్రీడా పోటీల ద్వారా యువకుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని, ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ కోఆర్డినేటర్ నలుపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, చర్ల జడ్పీటీసీ ఇర్ప శాంత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, ఎంపీటీలు, సర్పంచ్‌లు, చర్ల పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి రవికుమార్, సీనియర్ నాయకులు బండారపు రామకృష్ణ, చీమల మురళి, గుండెపుడి భాస్కరరావు, లాలయ్య, సతీష్ విజయ్ నాయుడు, ఆవుల పుల్లారావు, శ్రీను, రౌతు నరసింహారావు, ఇందుల రమేషన, బుచ్చిబాబు, తాటి రామకృష్ణ, కుమార్ సురేస్, శ్రీను, శివ, కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్, శేషు, వర్షప్రసాద్, బండి వేణు, సాల్మన్, వానపల్లి శ్రీరామూర్తి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వేసవి బారి నుండి ఆయిల్‌ఫామ్ తోటలను కాపాడుకోవాలి

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న**

మహబూబాబాద్,మే4,(ప్రభాతవార్త)



వేసవిలో రోజురోజుకు ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆయిల్‌ఫామ్ తోటను ఎండ బారి నుండి కాపాడుకోవాలని జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు. శనివారం జిల్లాలోని పలు మండలాల్లో ఉద్యానవనశాఖ అధికారి సిహెచ్ రాకేష్‌తో కలసి పర్యటించి ఆయిల్‌ఫామ్ తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యూర్ (పచ్చిరొట్ట ఎరువులు), అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం, పూ గుత్తుల తొలగింపు వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా నూతన రైతులు పంటమార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారులు రాములు, ప్రశాంత్, రైతులు నర్సింహారెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి

బయ్యారం,మే4,(ప్రభాతవార్త)



మండలంలోని వెంకట్రాంపురం శివారు లక్ష్మీపురం గ్రామంలో శనివారం సాయంత్రం వీచిన గాలి దుమారానికి పిడుగు పడి సుమంత్(28) అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో మృతుడి కుటుంబం, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మణుగూరు స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు

**- రక్షణ చర్యలు పకడ్బందీగా ఉండాలి**

**- ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవాలి**

**- పినపాక ఏఆర్‌వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :*

పినపాక నియోజకవర్గంలోని మణుగూరు స్ట్రాంగ్‌రూమ్‌కు 312 బ్యాలెట్ యూనిట్లు పోలీసు రక్షణతో చేరవేసినట్లు పినపాక ఏఆర్‌వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ శనివారం తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమున్నందున జిల్లా కేంద్రం స్ట్రాంగ్‌రూమ్ నుంచి మణుగూరుకు




తీసుకువచ్చారన్నారు. జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్ నుంచి బూర్గంపాడు తహశీల్దార్, ఈవీఎం నోడల్ అధికారి ముజాహిద్ 250 పోలింగ్ స్టేషన్లకు రెండు బ్యాలెట్ యూనిట్లు తీసుకురావడం జరిగిందన్నారు. మణుగూరు జిల్లాపరిషత్ కో-ఎడ్యుకేషన్ హైస్కూలులో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు బ్యాలెట్ యూనిట్లు చేరవేసి భధ్రపరచడం జరిగిందన్నారు. ఎంపీకి పోటీచేస్తున్న ప్రజాప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్లను పరిశీలించి స్ట్రాంగ్‌రూమ్‌లో భధ్రపరిచినట్లు తెలిపారు. అనంతరం ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఓటర్ స్పెషాలిటీ కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ప్రతిఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. తొలుత స్ట్రాంగ్‌రూమ్‌ను, ఓటర్‌స్పెషాలిటీ సెంటర్లలోని రికార్డులను పరిశీలించారు. ఈవీఎం, వీవీప్యాట్స్ భధ్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్ వద్ద 24గంటలు గట్టి నిఘా ఏర్పాటుచేసి రక్షణసిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలన్నారు. పొరపాటున కూడా స్ట్రాంగ్‌రూమ్‌కు వేసిన సీల్‌ను ఎవరూ తీయకుండా చూడాలన్నారు. బయటివ్యక్తులు రాజకీయ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది ఎవ్వరూ ఈ పరిసరాల్లోకి రాకుండా రక్షణ సిబ్బంది కాపలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రాజకీయ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :*



భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జనజాతర సభకు విచ్చేసిన రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన ఓబీ కంపెనీల పనులు

**- డ్రైవర్ల వేతనాల పెంపు విషయంలో వివాదం**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఓబీ కంపెనీలలో పనులు నిలిచిపోయాయి. మణుగూరు ఏరియా ఓబీ కంపెనీల్లో పనిచేసే వాహన డ్రైవర్లకు వేతనాలు పెంచాలని కోరుతూ డ్రైవర్లు ఓబీ కంపెనీల యాజమాన్యాలతో చర్చలు జరిపారు. ఈ వేతనాల పెంపు విషయంలో డ్రైవర్లకు యాజమాన్యానికి మధ్య వివాదం ఏర్పడడంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఓబీ కంపెనీల్లో పనులు నిలిచిపోయాయి. దీంతో ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది.

## తుళ్ళూరికి అభినందనల వెల్లువ

*అశ్వాపురం,మే04,ప్రభాతవార్త.*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఖమ్మం పార్లమెంటు అభ్యర్ధి రఘురామ్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషిచేస్తూ, శనివారం కొత్తగూడెంలో జరిగిన జనజాతర సభకు ఏర్పాట్లుచేసిన ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్యను పొంగులేటి సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందిచడంపట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు. తుళ్ళూరికి అభినందనలు తెలిపినవారిలో ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కే ఖదీర్ ముత్తినేని శ్రీనివాసరావు ఓరుగంటి రమేష్ వేములపల్లి రమేష్ బొబ్బల నాగేశ్వరరావు తునికేసి సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## వీటీసీలో సమస్యలు పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 4 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు శనివారం ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తరగతి గదుల్లో ఏసీ సౌకర్యంతో పాటు పలురకాల సమస్యలను పరిష్కరించాలని, రిఫ్రిజిరేటర్లను మరమ్మత్తు చేయించాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపా రు. నాయకులు లక్ష్మణ్, కీర్తి శ్రీనివాస్, మురళీకృష్ణ, రామ్ చందర్, వేదవ్యాస్, రమేష్, హనుమంతరావు, రవి పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి ఆహ్వానం అందజేసిన ఎంపీపీ

*అశ్వాపురం,మే04,ప్రభాతవార్త.*



అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత -శ్రీనివాసరావు దంపతుల మనుమరాలు హన్విక అన్నప్రాసన వేడుకకు హాజరు కావాలని శనివారం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం పౌరసమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎంపీపీ దంపతులు ఆహ్వానపత్రిక అందజేశారు. రాహుల్-తేజస్వి దంపతుల తనయ అన్నప్రాసన వేడుక (నేడు)ఆదివారం మండలకేంద్రంలోని తుళ్ళూరి ఫంక్షన్‌హాల్‌లో జరుగ నుంది. ఆహ్వానపత్రిక అందజేసినవారిలో నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి వున్నారు.

## వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

*పినపాక, మే 04, ప్రభాతవార్త*

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్‌సి వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో శనివారం వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో 230 జనాభా ఉండి 44 కుటుంబాలు ఉన్నాయన్నారు. సర్వేలో భాగంగా జ్వరం లక్షణాలు ఉన్న 22 మందిని పరీక్షించగా వారిలో ఇద్దరికి మలేరియా ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆరుగురి నుంచి రక్తనమూనాలు సేకరించామని తెలిపారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలు తమ నివాసాల చుట్టపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి ప్రశాంతి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ట్రాన్సుఫార్మర్ పెంపుతో నాణ్యమైన విద్యుత్ : ఏడి పాపిరెడ్డి

*నెల్లికుదురు, మే 4, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్‌కు ఎదురుగా కట్టుకాలువ పక్కన నూతన ట్రాన్సు ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో విద్యుత్ కెపాసిటీ పెరిగి అర్టీజన్ కాంప్లెక్సు (చేతి వృత్తుల సముదాయం) కాలనీకి చెందిన దాదాపు 70కిపైన గృహ విద్యుత్ వినియోగదారులకు నాణమైన విద్యుత్‌ను అందచేస్తున్నట్లు విద్యుత్ ఏడి పాపిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...గతంలో ఈ కాలనీకి విద్యుత్ సరఫరా చేయడానికి ఉన్నటువంటి ట్రాన్స ఫార్మతో విద్యుత్ సరిపోక ఇబ్బందులు పడ్తున్న క్రమంలో కాలనీకి చెందిన వినియోగదారుల ఫిర్యాదు మేరకు అదనంగా మరో 63కెవి విద్యుత్ ట్రాన్సు ఫార్మర్ శనివారం అమర్చి విద్యుత్ సరఫరా చేయడంతో కాలనీకి ఏలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సిందు, సబ్ ఇంజనీర్ హరీష్, ఎల్‌ఎం చలమయ్య, సిబ్బంది మద్ది వెంకన్న, యాకయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పార్ధివదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళ్ళు

*నెల్లికుదురు, మే 4, ప్రభాతవార్త*

మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ నేటి మహబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్ధి పోరిక బలరాంనాయక్ మాతృమూర్తి పోరికా లచ్చిబాయి (110) శనివారం హన్మకొండలో మృతిచెందగా, తనతోపాటు పలువురు కాంగ్రేస్ నేతలు పార్ధివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి, నివాళ్ళర్పించినట్లు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు మేఖల వీరన్న యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం అరుణ్‌కుమార్, నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, కుమ్మరికుంట్ల మౌనేందర్, సలుగు పూర్ణచందర్, గుగులోతు నరేష్, రాజిరెడ్డి, పృద్వీ, సట్ల యాకయ్య, ఎచ్ రవి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

*చిన్నగూడూరు,మే 4,ప్రభాతవార్త*

మండలంలో శనివారం తెల్లవారు జామున ఆకేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని సీజ్ చేసినట్లు చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సోషల్ మీడియాలో 10 ఇసుక ట్రాక్టర్‌లు పట్టుకున్నట్లు వార్తలు వచ్చాయని అది అవాస్తవమని అనుమతిలేని రెండు ట్రాక్టర్‌లను మాత్రమే పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఇక మీదుట ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ సిబ్బంది భద్రతా సూత్రాలు పాటించాలి

*గూడూరు, మే 4, ప్రభాతవార్త*

విద్యుత్ సిబ్బంది తాము చేసే పనుల్లో విధిగా భద్రతా సూత్రాలు పాటించాలని విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీయర్ పి విజయ్‌కుమార్ సూచించారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం గూడూరు సబ్‌డివిజన్ స్థాయి విద్యుత్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎర్త్‌రాడ్స్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. నిత్యం ప్రాణాలు ఫణంగా పెట్టి విధులు నిర్వహించే సిబ్బంది క్షేమంగా ఉండాలని విద్యుత్ శాఖ కోరుకుంటుందని అన్నారు. విద్యుత్ భద్రతపై ప్రజల్లో కూడా చైతన్యం తేవాలని కోరారు. సిబ్బంది భాధ్యతగా వ్యవహరిస్తూ ఎక్కడ కూడా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులు సర్వీస్ వైర్‌లు, మోటార్‌లు ఇతర పరికరాలు నాణ్యమైనవి ఉపయోగించేలా అవగాహన కలిగించాలన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా డిఇఇ సిబ్బందితో భద్రతా ప్రతిజ్ఞ



చేయించారు. అనంతరం భద్రతా సూత్రాలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడి కవిత, ఎఇలు ప్రణీత్, అమ్ములు, సురేష్, సబ్ ఇంజనీర్‌లు ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన ఎంపి

*గూడూరు, మే 4, ప్రభాతవార్త*

ఇటీవల కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గూడూరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు ముక్తవరం సత్యనారాయణను మానుకోట ఎంపి మాలోతు కవిత శనివారం పరామర్శించారు. యోగా క్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కో రారు. ఎంపి వెంట బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత ్కుమార్‌రెడ్డితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు ఉన్నారు. అనంతరం వివిధ గ్రామాల్లో పర్యటించిన ఎంపి మండలంలోని బొద్దుగొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన శ్రీరామోజు లక్ష్మి కుటుంబ



సభ్యులను కూడా ఎంపి పరామర్శించారు. చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. గ్రామానికి చెందిన కొట్టి జెస్సీకి ఎంపి కోటాలో కేంద్రీయ విద్యాలయంలో సీటు ఇప్పించగా బాలికతో పాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతాపూర్వకంగా కవితను శాలువాతో సత్కరించారు.

# విద్యుత్ సిబ్బంది ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలి

**- విధి నిర్వహణలో హెల్మెట్, గ్లౌజులు ధరించాలి**

**- వరంగల్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలు**

**- టిఎస్ ఎన్పి డిసిఎల్, సిఎండి వరుణ్ రెడ్డి**

*వరంగల్ కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త:*



విద్యుత్ శాఖలో పనిచేసే సిబ్బంది తమ విధి నిర్వహనలో ప్రమాదాలు జరగకుండా ముందే జాగ్రత్త వహించాలని టి.ఎస్.ఎం.పి.డి.సి.ఎల్ సి ఎండి వరుణ్ రెడ్డి అనానరు. శనివారం వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ నాని గార్డెన్‌లో వరంగల్ అర్బన్ డి.ఈ.ఈ మల్లికార్జున్ అధ్యక్షతన విద్యుత్ భద్రత వారోత్సవాలు సమావేశం నిర్వహించారు. అనంతరం పలువురు ఉద్యోగులు విద్యుత్ భద్రత గురించి తెలియజేశారు. ఈ విద్యుత్ భద్రత వారోత్సవాలకు సిఎండి వరున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... విద్యుత్ పోల్స్ ఎక్కి విధులు నిర్వహించే సిబ్బంది ప్రమాదాలు ఎలా జరుగుతాయో, ఎందుకు జరుగుతాయో, ఏఫిడరన మీద పనిచేస్తున్నారో అవగాహన ఉండాలని అన్నారు. కరెంటు పోల్ ఎక్కేటప్పుడు




ఎల్సీ తీసుకునేటప్పుడు ఒకరి కంటే ఎక్కువ మంది ఉండాలని అన్నారు. కరెంటు పోల్ ఎక్కేటప్పుడు ఎల్సీ తీసుకునేటప్పుడు ఒకరి కంటే ఎక్కువ మంది ఉండాలని సూచించారు. నిర్లక్ష్యంగా డ్యూటీ చేయవద్దని అజాగ్రత్త ఉండరాదని, విద్యుత్ పని చేస్తున్న సమయంలో హెల్మెట్లు గ్లౌజులు పెట్టుకోవాలని కోరారు. అంతేకాకుండా ఎర్త్ రాడ్ కలిగి ఉండాలని, మద్యం సేవించి పనులు చేయొద్దని, కరెంటు పోల్‌పై సెల్ పోన్ మాట్లాడుతూ పనులు చేయొద్దని, అదేవిధంగా ఓవర్ కాన్ఫిఎడన్స్‌తో ఉండవద్దని సిఎండి వివరించారు. జీరో యాక్సిడెంట్లతో ఉద్యోగస్తులు సంతోషంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలకు లోను కాకుండా తమ ప్రాణాలను కాపాడుకోవాలని వివరించారు. అనంతరం సిబ్బందికి కావలసిన పనిముట్లను అందజేశారు. ఈ సమావేశంలో సిజిఎం కిషన్, ఎస్సీ మధుసూదన్ రావు, డి.ఈ.ఈ ఎస్. మల్లికార్జున్, ఎస్.ఏ.ఓ సంజీవరావు, డి.ఈ ఆనందం, ఏ.డీ.ఈ సర్వేశ్వర్, శ్రీనివాసరెడ్డితోపాటు ఏ.ఈ.లు, లైన్మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఫోర్ మెన్, హెల్పర్లు మొదలైన సిబ్బంది పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సభ్యుడిగా స్వామి

*గూడూరు, మే 4, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి నియామకమయ్యారు. మహబూబాబాద్ పార్లమెంట్ ని యోజకవర్గం నుండి ముగ్గురికి ఈ అవకాశం కల్పిస్తూ ఎలక్షన్ మే నేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ కపిల వాయి దిలీప్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కత్తి స్వామి తెలిపారు. కాగా తన నియ ామ కానికి సహకరించిన నాయ ుకుల ందరికీ కత్తి స్వామి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బలరాంనాయక్ తల్లికి నివాళులర్పించిన మాజీ ఎంపిపి

*గూడూరు, మే 4, ప్రభాతవార్త*



మాజీ కేంద్ర మంత్రి, మానుకోట పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తల్లి లక్ష్మిభాయి మృతి చెందగా ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించిన గూడూరు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ నివాళులర్పించారు. ఈమేరకు శనివారం బలరాంనాయక్ నివాస గృహానికి తన అనుచర గణంతో తరలివెళ్లిన రమేష్‌నాయక్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# మార్కెట్‌కి వచ్చే రైతులకు రక్షణ కల్పించాలి

**- ఉష్ణోగ్రత ఎక్కువ ఉన్నందున రైతులకు వసతులు కల్పించాలి**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి గోగులోతు రెడ్డి**

*వరంగల్ కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త:*

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు మార్కెట్లో అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ మార్కెట్ అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి గోగులోతు రెడ్డి అన్నారు. శనివారం తన సాంబర్‌లో అన్ని యార్డ్‌ల సూపర్వైజర్‌లతో, కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్‌కి వచ్చే రైతులకు తాగునీరు, టాయిలెట్స్, విశ్రాంతి భవనంతో పాటు, ఇతర వసతులు కలిపిస్తూ, రైతు సరుకులకు రక్షణ కల్పించాలని యార్డ్ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులకు ఓఆర్ఎస్, సచిట్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. మార్కెట్ విధులు నిర్వహించే సిబ్బంది వారి సెక్షన్‌లలో రికార్డులను 1 టూ 10 ప్రోఫార్మ నందు నమోదు చేయాలని తెలిపారు. ఈ



సమావేశంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది. ఆయా సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ ఏర్పాట్లపై నివేదికలు అందజేయాలి

### -ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్



మహబూబాబాద్,మే4,ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్ సింగ్‌తో కలసి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు ఎమైనా ఉంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలను పాటిస్తూ హోం ఓటింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో వృద్ధాప్య ఓటర్లు 679, దివ్యాంగ ఓటర్లు 718 మొత్తం 1397మంది ఓటర్లు ఉన్నారని హోమ్ ఓటింగ్ ప్రక్రియకు కార్యాచరణ పూర్తయిందన్నారు. మొత్తంగా 106రూట్‌లలో 105టీములతో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ ఆర్డీవో అలివేలు, ఎస్సి సంక్షేమ అధికారి బలరాజు, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుదం

### ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత
### స్వీప్ పిడబ్లూడి నోడల్ అధికారిణి స్వర్ణలత లెనినా




ఏటూర్‌నాగారం, మే 4, ప్రభాతవార్త:

స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వీప్ ఓటర్ల అవగాహన కార్యక్రమంలో దివ్యాంగులు, వయో వృద్ధులు, మరియు ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్వీప్ పిడబ్ల్యూడి నోడల్ అధికారిణి స్వర్ణలత లెనిన్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుదం అని, ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయో వృద్దులు మరియు ట్రాన్స్‌జెండర్స్‌కు పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా దివ్యాంగులు, వయో వృద్ధులను ఇంటి నుండి పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకెళ్లడానికి ఉచిత రవాణా సౌకర్యం, వయో వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యం, పోలింగ్ రూమ్‌లోకి వెళ్లడానికి ప్రత్యేక ర్యాంప్‌లను మరియు క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అంధులైన ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండే విధంగా, వారికి సులభంగా అర్దమయ్యే రీతిలో బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఓటర్లతో ఓటు నమోదుపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ఐటిడిఏ కార్యాలయంలోని ఉద్యోగులందరికీ స్వీప్ కార్య క్రమంలో భాగంగా ఐటిడిఏ వద్ద ఏపివో (జి) ఐటిడిఏతో ఓటరు సెల్ఫీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో హేమలత, ఎంపిడీవో కుమార్, దివ్యాంగుల సంఘం నాయకులు సంతోష్ కుమార్; మాణిక్యరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, బీఎల్‌పీవోలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

### ఓం హోటింగ్ ద్వారా 30 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగం
### పోస్టల్ ద్వారా 119 మంది ఓటు హక్కు వినియోగం
### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, మే 4, ప్రభాతవార్త :

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సూచించారు. ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆమె ఐటిడిఏ పీఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. పోలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్‌లు, అత్యవసర విధులు నిర్వర్తించే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది జిల్లాలో ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న మొత్తం 2364 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియో గించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా అప్ర మత్తం చేసేందుకు ఎలక్షన్ కమీషన్ నుండి రిజిష్టర్ మొబైల్ నెంబర్‌కు ఎస్.ఎం.ఎస్ ద్వారా సమాచారం రావడం జరుగు తుందని అన్నారు. 7 టేబుల్స్ ద్వారా 16 పార్లమెంట్ నియోజక వర్గాలకు చెందిన సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించు కోవాలని, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో అన్ని వసతులు కల్పించామని కలెక్టర్ కోరారు. మొదటి రోజు ఫెసి లిటేషన్ కేంద్రం లో శనివారం 199 మంది ఉద్యో గులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియో గించు కున్నారు. రెండవ రోజు30 మంది ఓటు హక్కు వినియో గించుకున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, కలెక్టరేట్ సూపరిండెంట్ రాజ్ ప్రకాశ్, సిబ్బందిపాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ జన్మదిన వేడుకలు



నర్సంపేట, మే 4, ప్రభాతవార్త

నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసినటువంటి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వీరాభిమాని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చేసిన మన ప్రియతమ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మహిళా కాంగ్రెస్ పార్టీ నాయ కులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు బత్తిని రాజేందర్, మాజి సొసైటి వైస్ చైర్మన్ పాలాయి రవి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ, రాదాబాయి, గోనె పద్మ, ఆడెపు రమ, శ్రీలత పాల్గొన్నారు.

## ముమ్మరంగా హోం పోలింగ్

పరకాల,మే 4, ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13న జరగనున్న దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హోం పోలింగ్ నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగుతోంది. శనివారం హోం పోలింగ్‌లో భాగంగా పరకాల మండలంలోని వెల్లంపల్లి, చర్లపల్లి గ్రామంలో దివ్యాంగులు 80ఏళ్లు పైబడిన వృద్దులు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఎంపీడీవో, సీఐ, ఎస్ఐ, మైక్రో అబ్జర్వర్, బిఎల్‌వో తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### -డియంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్,మే4,ప్రభాతవార్త



వైద్యులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ డియంహెచ్‌వో కళావతిబాయి తెలిపారు. శనివారం గార్ల, ముల్కనూరు పిహెచ్‌సిలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జాతీయ కార్యక్రమాల అమలు వందశాతం సాదించాలని అన్నారు. వేసవి దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాలన్నారు. ఓఆర్ఎస్ పాకెట్‌లు తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌ను సందర్శించి సదుపాయాలను సందర్శించి పలు సూచనలు చేశారు. నార్మల్ డెలివరీలు తప్పకుండా పిహెచ్‌సిలోనే చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని హర్ష డయాగ్నస్టిక్ సెంటర్, సాయి ప్రథమ చికిత్స కేంద్రాలను సందర్శించి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న హర్ష డయగ్నోస్టిక్ సెంటర్‌కు నోటిసు ఇచ్చినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఇంచార్జ డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, బి.మహేందర్‌రెడ్డి, డాక్టర్ సత్య నారాయణ, డాక్టర్ హన్మంతరావు, స్వాతి తదితరులు ఉన్నారు.

## సబ్‌స్టేషన్‌ను సందర్శించిన అధికారి

గూడూరు, మే 4, ప్రభాతవార్త

మండలంలోని తీగలవేణి 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను జిల్లా పర్యవేక్షణాధికారి రమేష్ శనివారం రాత్రి తనిఖీ చేసారు. సబ్‌స్టేషన్ నిర్వహణలో తలెత్తుతున్న అంతరాయాలను పరిశీలించి వాటి నివారణకు పలు సూచనలు చేసారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీడర్ల నిర్వహణ చేపట్టాలని, లైన్స్‌పై అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. సిబ్బంది తప్పని సరిగా సబ్‌స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని కోరారు.

